నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
బుధవారం
5 జూన్
2024
పేజీలు 8
గుంటూరు
పల్నాడు

## గుంటూరు, పల్నాడు జిల్లాల్లో...

# కూటమి క్లీన్ స్వీప్

**గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాలో సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు ఎంపీ, ఎమ్మెల్యే స్థానాలను క్లీన్ స్వీప్ చేశారు. వైసిపి ఖాతా కూడా తెరవలేదు. గెలిచిన తెదేపా అభ్యర్థులందరూ భారీ మెజార్టీ సాధించారు. వైకాపా నుంచి మహామహులు ఓటమి పాలయ్యారు. వైకాపా కార్యాలయాలు వేలవేల బోతున్నాయి. తెదేపా, జనసేన, బిజెపి శ్రేణులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకుంటున్నాయి గెలుపొందిన అభ్యర్థుల వివరాలు ఇలా ఉన్నాయి.**

**గుంటూరు, పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

**గుంటూరు తూర్పులో నసీర్ అఖండ విజయం 31,962 ఓట్ల మెజారిటీ**

గుంటూరు తూర్పు నియోజకవర్గంలో తెదేపా అభ్యర్థి నసీర్ అహమ్మద్ సార్వత్రిక ఎన్నికల్లో 31,962 ఓట్ల మెజారిటీతో ఘనవిజయం సాధించారు. గత 15 ఏళ్ల తర్వాత ఈసారి గుంటూరు తూర్పును తెదేపా కైవసం చేసుకోవడంతో ఆ పార్టీ నాయకులు ఆనందం వెల్లి విరుస్తోంది. ఇక్కడ తెదేపా అభ్యర్థికి భారీ మెజార్టీ దక్కింది. తూర్పులో మే 13న జరిగిన ఎన్నికల్లో పోలైన 1,79,693 ఓట్లలో నసీర్ అహ్మద్ కి 1,00,815, వైఎస్సార్సీపి అభ్యర్థి నూరి ఫాతిమా షేక్ కు 68,853 ఓట్లు మాత్రమే దక్కాయి. దీంతో నసీర్ అహ్మద్ గెలిచినట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. తన గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి నసీర్ ధన్యవాదాలు తెలిపారు.

**పొన్నూరులో ధూళిపాళ్ల 32,915 ఓట్ల మెజారిటీతో గెలుపు**

పొన్నూరు అసెంబ్లీ అన్నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ 33 వేల పైచిలుకు ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. మంగళవారం జరిగిన ఓట్ల లెక్కింపులో విజయ దుందుభి మ్రోగించారు. 19 రౌండ్లో ఆయనకు మెజార్టీ వచ్చింది . ప్రత్యర్థి వైకాపా అభ్యర్థి అంబటి మురళీకృష్ణ పై 33915 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. 1972 నుండి ఇప్పటివరకు జరిగిన పొన్నూరు అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికలలో ముందెన్నడూ లేని విధంగా భారీ మెజార్టీని ఆయన కనబరిచారు.

**తాడికొండలో టిడిపి శ్రావణ్ కుమార్ విజయకేతనం**

నియోజకవర్గంలో టిడిపి ఉమ్మడి అభ్యర్థి తెనాలి శ్రావణ్ కుమార్ విజయకేతనం ఎగురవేశారు. ప్రధానంగా టిడిపి వైసిపి పార్టీల మధ్య పోటీ జరిగింది . గత నెల 13వ తారీఖున జరిగిన సార్వత్రిక అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ గుంటూరులోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ లో కొనసాగింది ఆది నుండి తెలుగుదేశం పార్టీ మెజార్టీ దిశగానే పైనించింది. వైసీపీ అభ్యర్థి మేకతోటి సుచరిత పై టిడిపి అభ్యర్థి తెనాలి శ్రావణ్ కుమార్ సుమారుగా 40 వేల ఓట్ల మెజార్టీతో గెలుపొందారు రాజధాని అమరావతి ప్రాంత రైతులు తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టారు తుళ్లూరు మండలంలో 20వేల పైచిలుకు మెజార్టీ తెలుగుదేశం పార్టీకి దక్కింది గత ఐదు సంవత్సరాలు వైసిపి ప్రభుత్వం అమరావతి రైతుల పట్ల వ్యవహరించిన తీరు ఎంతో బాధాకరం అదే నిత్యంతో కసితో అమరావతి రైతాంగం అమరావతి ప్రాంత రైతు కూలీలు తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి తమ యొక్క ఆవేదనను ఓట్ల ద్వారా వెలిబుచ్చారు మండలం 20వేల 500 మెజార్టీని తెలుగుదేశం పార్టీకి అందజేశారు అదే విధంగా తాడికొండ 9500 మేడికొండూరు 6000 ఫిరంగిపురం 2000 మెజార్టీని అందించారు తాడికొండ నియోజకవర్గం లో ఉన్నటువంటి నాలుగు మండలాలలో ఒక మండలంలో కూడా వైసిపికి మెజార్టీ దక్కలేదు. అమరావతి రైతుల కష్టాలు కడగండ్లు పోరాట పట్టిన

మిగతా 3వ పేజీలో

- ఖాతా తెరవని వైసిపి
- భారీ మెజార్టీతో తెదేపా అభ్యర్థులు విజయం
- నారా లోకేష్, నాదెండ్ల మనోహర్, డాక్టర్ చదలవాడ అరవిందబాబు, యరపతినేని, జీవీ ఆంజనేయులు, గళ్ళా మాధవికి భారీ మెజారిటీ

**గుంటూరు, పల్నాడు జిల్లాలోని 2 ఎం.పి.సీట్లు టీడీపీ కైవసం**

1) గుంటూరు - పెమ్మసాని చంద్రశేఖర్
1) నరసరావుపేట - శ్రీకృష్ణదేవరాయలు

**గుంటూరు, పల్నాడు జిల్లాలోని 14 నియోజక వర్గాల్లో 17 టీడీపీ కైవసం చేసుకుంది**

1)మాచర్ల టీడీపీ జూలకంటి బ్రహ్మానంద రెడ్డి
2)గురజాల యరపతినేని శ్రీనువాసరావు
3)వినుకొండ జీవి ఆంజనేయులు
4)నరసరావుపేట చదలవాడ అరవింద్ బాబు
5)సత్తెనపల్లి కన్నా లక్ష్మీనారాయణ
6)పెద్దకూరపాడు భాష్యం ప్రవీణ్
7)చిలకలూరిపేట ప్రత్తిపాటి పుల్లారావు
8)తాడికొండ తెనాలి శ్రావణ కుమార్
9)మంగళగిరి నారా లోకేష్
10)పొన్నూరు ధూళిపాళ్ల నరేంద్ర
11)తెనాలి నాదెండ్ల మనోహర్
12)ప్రత్తిపాడు బూర్ల రామాంజనేయులు
13)గుంటూరు ఈస్ట్ మహ్మద్ నసీర్
14)గుంటూరు వెస్ట్ గళ్లా మాధవి







# కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి భాష్యం ప్రవీణ్ విజయకేతనం



## వైసీపీకి పట్టున్న గ్రామాల్లో సైతం టిడిపికి పెరిగిన ఓట్లు
## 20480 ఓట్ల మెజార్టీతో గెలిచిన భాష్యం ప్రవీణ్

పెదకూరపాడు, మేజర్‌న్యూస్: పెదకూరపాడు నియోజకవర్గ సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ లో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలిచిన భాష్యం ప్రవీణ్ వైసీపీ అభ్యర్థి నంబూరు శంకర్రావుపై 20480ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. బెల్లంకొండ మండలం నుండి ప్రారంభమైన ఓట్ల లెక్కింపు అచ్చంపేట క్రోసూరు, పెదకూరపాడు అమరావతి మండలాల గ్రామాలలో లెక్కింపు ముందుకు సాగింది. బెల్లంకొండ మండలంలోని నందిరాజు, రాజుపాలెం, నాగిరెడ్డిపాలెం బెల్లంకొండ, గంగిరెడ్డిపాలెం, కొత్తపాలెం, వన్నాయపాలెం గ్రామాల్లో మొదటి రౌండ్ పూర్తవుగా టిడిపికి 5548 వైసీపీకి 5003 ఓట్ల రాగా టిడిపి 545 ఓట్లతో ఆదిత్యతో ఉంది. రెండవ రౌండ్ ఆర్ఆర్ సెంటర్, చంద్రరాజు పాలెం, కందిపాడు, పాపాయపాలెం, మన్నె సుల్తాన్ పాలెం, ఎమ్మాజీ గూడెం గ్రామాలలో రెండో రౌండ్ కౌంటయ్యేసరికి 5761 టిడిపికి రాగా 5766 ఓట్లు వైసిపికి వచ్చాయి ఈ రౌండ్లో 5 ఓట్లు వైసిపి ముందంజ లో ఉంది. వెంకటాయపాలెం, అచ్చంపేట మండలంలోని మాదిపాడు, కంచిబోర్డుతండా ,గింజుపల్లి, చల్లగరిగా, తాడువాయి, చింతపల్లి, కొత్తపల్లి గ్రామాలలో మూడో రౌండ్ ముగిసేసరికి 5504 ఓట్లు టిడిపికి రాగా, వైసీపీకి 5641 ఓట్లు వచ్చాయి ఈ రౌండ్లో 137 ఓట్ల అధికరణతో వైసిపి ముందంజలో ఉంది. నాలుగవ రౌండ్ లో కొత్తపల్లి, తాళ్లచెరువు, చామర్రు, గ్రామాలలో ఓట్లు లెక్కించగా టిడిపికి 3770, ఓట్లు రాగా వైసీపీకి 4800 ఓట్లు వచ్చాయి ఈ రౌండ్లో 1030 ఓట్లు మెజారిటీతో వైసిపి ముందంజలో ఉంది. ఐదో రౌండ్లో చామర్రు, నీలేశ్వరపాలెం, చిగురుపాడు ఆర్ఆర్ సెంటర్, రోకలగుంట పాలెం, కోగంటివారి పాలెం, అంబడిపూడి, కోనూరు గ్రామాలలో ఓట్ల లెక్కించగా 4811 ఓట్లు టిడిపికి రాగా, వైసిపికి 4916 ఓట్లు వచ్చి వైసిపి 105 ఓట్ల ఆధిక్యతతో ఉంది. 6వ రౌండ్లో కోనూరు, కస్తల, ఓర్వకల్లు, రుద్రవరం, గ్రంథసిరి, వేల్పూరు, పెదపాలెం గ్రామాలలో ఓటు లెక్కించగా టిడిపికి 6457 ఓట్లు రాగా వైసీపీకి 5212 ఓట్లు వచ్చాయి ఈ రౌండ్లో 1255 ఓట్లు టిడిపికి మెజారిటీ వచ్చాయి. 7వ రౌండ్లో పెదపాలెం, ఆర్ ఆర్ సెంటర్, మిట్టపాలెం, కొండూరు, నిండుజర్ల, గ్రామాలతోపాటు క్రోసూరు మండలంలోని దొడ్లేరు గ్రామాల ఓట్లు లెక్కించగా టిడిపికి 6250 ఓట్లు రాగా, వైసీపీకి 5 851 ఓట్లు వచ్చాయి ఈ రౌండ్లో 429 ఓట్లు టిడిపి ఆదిత్య ఉంది. 8వ రౌండ్ ఆవులవారి పాలెం, పెరిక పాడు, అస్సానాబాద్, నాగవరం, గుడిపాడు, గరికపాడు, వుయ్యందన గ్రామాలలో జరిగిన కౌంటింగ్ లో టిడిపికి 6208 ఓట్లు రాగా వైసీపీకి 4, 169 ఓట్లు వచ్చాయి ఈ రౌండ్లో 2039 ఓట్లు టిడిపి అధికంగా ఉంది. 9వ రౌండ్లో ఉయ్యందన, 88 తాళ్లూరు, పీసపాడు, పారుపల్లి, ఎర్ర పాలెం, గ్రామాలతో పాటు క్రోసూరు లోని కొన్ని బూతులకు సంబంధించి జరిగిన లెక్కింపులో టిడిపికి 6399 ఓట్లు రాగా వైసీపీకి 5354 ఓట్లు వచ్చాయి ఈ రౌండ్ లో1045 ఓట్లతో టిడిపి ఆదిత్యలో ఉంది. 10వ రౌండ్ క్రోసూరు, అనంతరం, అందుకూరు, బాలమర్రు, విప్పర్ల గ్రామాలకు సంబంధించి జరిగిన కౌంటింగ్ లో 5089 ఓట్లు టిడిపికి రాగా వైసీపీకి 4712 ఓట్లు వచ్చాయి ఈ రౌండ్లో 377 ఓట్ల ఆధిక్యత టిడిపికి ఉంది. 11 వ రౌండ్లో ఊటుకూరు, బయ్యవరం గ్రామాలతోపాటు పెదకూరపాడు మండలంలోని గారపాడు, లగడపాడు, కన్నెగండ్ల గ్రామాలలో జరిగిన లెక్కింపుల్లో టిడిపికి 6668 ఓట్లు రాగా వైసీపీకి 4959 ఓట్లు వచ్చాయి ఈ రౌండ్లో 1709 ఓట్ల ఆధిక్యత టిడిపికి దక్కింది. 12వ రౌండ్ లో హుస్సేన్ నగరం ,రామాపురం, బుచ్చయ్యపాలెం, పెదకూరపాడు గ్రామాలకు సంబంధించి జరిగిన లెక్కింపుల్లో టిడిపికి 6531, వైసిపికి 4587 ఓట్లు వచ్చాయి ఈ రౌండ్లో 1944 టిడిపి అధికతలో ఉంది. 13వ రౌండ్లో అబ్బరాజుపాలెం, చిన్నమక్కెన, లింగంగుంట్ల పొడపాడు, ముస్తాపురం, జలాలపురం గ్రామాలలో ఓట్లు లెక్కించగా టిడిపికి 5629 ఓట్లు రాగా వైసీపీకి 4482 ఓట్లు వచ్చాయి ఈ రౌండ్లో 1147 ఓట్లు టిడిపి అధికతలో ఉంది. 14వ రౌండ్ లో జలాలపురం, కంభంపాడు ,బలుసుపాడు, కాశిపాడు, తమ్మవరం, 75 తాళ్లూరు గ్రామాల్లో ఓట్లు లెక్కించగా టిడిపికి 5391 ఓట్లు రాగా వైసిపికి 4771 ఓట్లు వచ్చాయి ఈ రౌండ్లో 620 ఓట్లు టిడిపికి మెజారిటీ వచ్చింది. 15వ రౌండ్ లో 75 తాళ్లూరు తో పాటు అమరావతి మండలంలోని మునగోడు, జూపూడి, అత్తలూరు, పొందుగల, మల్లాది గ్రామాలలోని ఓట్లు లెక్కించగా టిడిపికి 5425 ఓట్లు రాగా వైసీపీకి 5669 ఓట్లు వచ్చాయి ఈ రౌండ్లో 244 ఓట్లు వైసిపి మెజారిటీ దక్కించుకుంది. 16 రౌండ్లో మల్లాది, జిడుగు, ధరణికోట, అమరావతి గ్రామాలలో ఓట్లు లెక్కించగా టిడిపికి 5947 ఓట్లు రాగా వైసీపీకి 3428 ఓట్లు వచ్చాయి ఈ రౌండ్లో 2519 ఓట్లు టిడిపి మెజారిటీ వచ్చాయి. 17వ రౌండ్లో అమరావతి, పెదముద్దూరు గ్రామాలలో ఓట్లు లెక్కించగా టిడిపికి 6305 ఓట్లు రాగా వైసిపికి 29 2989 ఓట్లు వచ్చాయి ఈ రౌండ్లో 3 316 ఓట్లు టిడిపి ఆదిత్యత ఉంది. 18 వ రౌండ్లో పెదమద్దూరు, వైకుంటపురం, లింగాపురం, నరకుల్లపాడు, గ్రామాలకు సంబంధించి జరిగిన ఓట్ల లెక్కింపులో టిడిపికి 7161 ఓట్లు రాగా వైసీపీకి 3339 ఓట్లు వచ్చాయి ఈ రౌండ్లో 382 2 టిడిపి ఆధిక్యతలో ఉంది. 19వ రౌండ్లో లేమల్లె, కర్లపూడి, ఉంగుటూరు, నెమలికల్లు, మన్నెపుడి గ్రామాలలో టిడిపికి 6291 ఓట్లు రాగా వైసిపికి 5057 ఓట్లు వచ్చాయి ఈ రౌండ్లో 1234 కోట్లు టిడిపికి మెజారిటీ వచ్చింది. 19 రౌండ్ లో కలిపి టిడిపికి 20480 ఓట్లు మెజారిటీ ప్రవీణ్ కు లభించాయి.




ప్రస్తుతం సోషల్ మీడియా యుగంలో పరిచయాలు సులభంగా అవుతున్నాయి. అలాగే మోసాలు కూడా అంతే స్థాయిలో జరుగుతున్నాయి. ప్రధానంగా ప్రేమ, పెళ్లి పేరుతో నిత్యం అనేక మంది మోసపోవడం చూస్తున్నాం.తాజాగా, ఇండోనేషియాలో విచిత్ర ఘటన వెలుగులోకి వచ్చింది. ఓ వ్యక్తి ఆన్‌లైన్‌లో పరిచయమైన యువతిని ప్రేమించి వివాహం చేసుకున్నాడు. అయితే పెళ్లయినా ఆమె తన భర్తను దగ్గరకు రానివ్వలేదు. అయితే 12 రోజుల తర్వాత విచారించడగా.. దిమ్మతిరిగే వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. వివరాల్లోకి వెళితే.. సోషల్ మీడియాలో ఓ వార్త తెగ వైరల్ అవుతోంది. ఈ ఘటన ఇండోనేషియాలో చోటు చేసుకుంది. స్థానిక ప్రాంతానికి చెందిన వ్యక్తికి 2023లో అడిండా కంజా అనే మహిళను సోషల్ మీడియాలో పరిచయమైంది. అప్పటినుంచి ఇద్దరూ చాటింగ్ చేసుకునే వారు. కొన్నాళ్ల తర్వాత ఇద్దరూ ఫోన్ నంబర్లు కూడా మార్చుకున్నారు. కొన్నాల్లు ఫోన్లలో మాట్లాడుకున్న తర్వాత ఓ రోజు డైరెక్ట్‌గా కలిశారు.అయితే ఆ సమయంలో ఆమె ముసుగు ధరించి ఉంది. తనకు తల్లిదండ్రులు ఎవరూ లేరని చెప్పింది. అలాగే తమ సాంప్రదాయం ప్రకారం ముసుగు తీయనని చెప్పింది. మొఖం చూపించకపోయినా అతను కూడా బలవంతం చేయలేదు.ఇలా ఆమె అతడితో తరచూ ముసుగుతోనే కలుస్తూ ఉండేది. ఈ క్రమంలో ఇద్దరూ పెళ్లి చేసుకోవాలని కూడా నిర్ణయించుకున్నారు. ఈ ఏడాది ఏప్రిల్ 12న ఇద్దరూ స్నేహితుల సమక్షంలో వివాహం చేసుకున్నారు. ఇదిలావుండగా, వివాహ తర్వత కూడా ఆమె ముసుగు తేసేందుకు ఒప్పుకోలేదు. దీనికితోడు శారీరకంగా కలిసేందుకూ అంగీకరించలేదు. బలవంతం చేసినప్పుడల్లా అనారోగ్యంగా ఉందంటూ సాకులు చెబుతూ వచ్చింది. వివాహమైన 12 రోజులు ఇలా చెబుతూ వచ్చింది. దీంతో భర్తకు అనుమానం వచ్చి.. భార్య గురించి విచారించాడు. దీంతో చివరకు అతడికి షాకింగ్ వాస్తవాలు తెలిశాయి.అసలు ఆమె మహిళే కాదని తెలియడంతో అతను షాక్ అయ్యాడు. దీనికితోడు తన భార్యకు తల్లిదండ్రులు ఉన్నారని, 2020 నుంచి మహిళల తరహాలో డ్రెస్సులు ధరిస్తున్నాడని తెలిసింది.

మేకప్ వేయడంతో అతను కాస్త ఆమెలా కనిపించడంతో పాటూ గొంతు కూడా మహిళల తరహాలోనే ఉండేది. దీంతో చాలా మంది ఆమె మహిళే అని నమ్మేవారు. చాలా మందిని ఇలాగే మోసం చేసిందని, ఇప్పుడు ఈ వ్యక్తిని కూడా ఆస్తులు కాజేయడానికే వివాహం చేసుకుందని పోలీసు విచారణలో తేలింది. కాగా, ఈ వార్త ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. దీనిపై నెటిజన్లు షాకింగ్ కామెంట్లు చేస్తున్నారు.

# ధ్రువీకరణ పత్రం అందుకున్న యరపతినేని శ్రీనివాసరావు



దాచేపల్లి మేజర్‌న్యూస్: గురజాల కూటమి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు కాసు మహేష్‌రెడ్డిపై 29,486 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించారు. 1994 నుంచి రాజకీయాల్లో ఉన్న యరపతినేని గురజాలకు ఒకే పార్టీ నుండి ఏడుసార్లు పోటీ చేసి రికార్డు సృష్టించారు. తాజా గెలుపుతో ఆయన నాలుగోసారి ఎమ్మెల్యేగా గురజాల ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. గురజాల ఎమ్మెల్యే అభ్యర్థిగా భారీ మెజార్టీతో గెలుపొంది ఎన్నికల అధికారి నుండి శాసనసభ్యుడిగా ధృవీకరణ పత్రం అందుకున్నారు.

# నియోజకవర్గ అభివృద్ధే నాధ్యేయం :డాక్టర్ అరవింద్ బాబు

నరసరావుపేట, మేజర్‌న్యూస్: ప్రతిష్టాత్మక సార్వత్రిక ఎన్నికల్లో నరసరావుపేట నియోజకవర్గశాసనసభ టిడిపి అభ్యర్థిగా నన్ను ఆదరించి నా విజయానికి కారకులైన నియోజకవర్గ ప్రజానీకానికి నా అభివాదం అని ప్రస్తుత ఎన్నికల్లో విజయదంఖా మ్రోగించిన డాక్టర్ చదలవాడ అరవిందబాబు పేర్కొన్నారు. తనవిజయానికి పాటుపడిన ప్రజలకు,ప్రజాప్రతినిధులందరికి మంగళవారం తన కృతజ్ఞతలు తెలిపారు. గెలిచానన్న ఆనందం కొద్దిరోజు లేనని..నిరంతరం నియోజకవర్గ అభివృద్ధే తనధ్యేయమన్నారు. రాష్ట్ర రాజకీయాల్లో కీలకపాత్ర పోషించిన దివంగత మాజీమంత్రి కోడెల శివప్రసాదరావు తనకు మార్గనిర్దేశకులన్నారు.ఎదిఏమైనా నాలాంటి అణగారిన వర్గానికిచెందిన వ్యక్తిని గెలపించుకునేందుకు ప్రత్యక్షంగా, పరోక్షంగా సహాయసహకారాలందించిన ప్రతివక్కరికి జీవితాంతం రుణపడివుంటానన్నారు.ఆయనతోపాటు టిడిపి నాయకులు గూడూరి శేఖర్, పులిమిరామిరెడ్డి, వాసిరెడ్డి రవీంద్ర, కొల్లి.బ్రహ్మయ్య, కడియం కోటి సుబ్బారావు,కదం నాగజ్యోతి తదితరులున్నారు.

# నారా లోకేష్ గెలుపుతో మండలంలో సంబరాలు



**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** మే నెల 20 24 లో జరిగిన ఎన్నికల్లో దేశం పార్టీ నుండి జాతీయ ప్రధాన కార్యదర్శి యువ గళం అధినేత నారా లోకేష్ భారీ గెలుపుతో విజయం సాధించారు. మంగళగిరిలో తొలి యువ శాసనసభ్యులుగా నారా లోకేష్ 72 ఏళ్ల నియోజకవర్గ చరిత్రలో యంగ్ శాసనసభ్యులుగా గెలుపొందడంతో దుగ్గిరాల మండల గ్రామాల్లో సంబరాలు అంబరాన్ని దాటాయి. అభివృద్ధి ధ్యేయంగా భావించి తెలుగుదేశం పార్టీని మంగళగిరి నియోజకవర్గం నుండి నారా లోకేష్‌ను భారీ మెజారిటీతో గెలిపించారు. బడుగు బలహీన వర్గాల ప్రజలను సమాధి చేసిన వైసీపీ పార్టీని, నేను విన్నాను నేను ఉన్నాను అంటూ వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి. ప్రభుత్వాన్ని మట్టి కరిపించి ,అధిక మెజార్టీతో తీర్పునిచ్చారు. మంగళగిరి. నియోజకవర్గం నుండి ఇప్పటివరకు ఎన్నికైన ఎమ్మెల్యేలలో అతి చిన్న వయసులోనున్న నారా లోకేష్ తన సమీప అభ్యర్థి రెండు దశాబ్దాలు పాటు నియోజకవర్గంను ఏలిన కుటుంబం నుండి వచ్చిన మురుగుడు లావణ్యను లాస్ట్‌కి నెట్టారు. నియోజకవర్గం నుండి 11మంది ఎమ్మెల్యేలు ఎన్నిక కాగా 12వ శాసనసభ్యులుగా ఎన్నికైన నారా లోకేష్ విజయం పట్ల మండల గ్రామాల్లోని దేశం తమ్ముళ్లు అభిమానులు నాయకులు కేరింతలు కొడుతున్నారు. మండలంలోని 18 గ్రామాలకు సగం పంచాయతీ. సర్పంచులు అధికార పార్టీ ప్రజలను నమ్మించి పనిచేస్తానని అధికారంలోకి వచ్చిన వెంటనే దాడులు కక్షలతో ప్రభుత్వం పై వ్యతిరేకతతో వైసిపి పార్టీ సర్పంచులు దేశం పార్టీ తీర్థం తీసుకుని సైకిల్ వేగాన్ని పెంచారనడములో టువంటి అతిశక్తి లేదనిపిస్తుంది. పెంచిన ధరలు నాసిరకం మద్యం ఉద్యోగాలు లేక ఉద్యోగస్తులకు ఉద్యోగ భద్రత లేక ఉపాధ్యాయుల రిక్రూట్మెంట్ లేనుందున ప్రజలు ఓపిక పట్టడంతో చంద్రబాబు అరెస్టుతో సంక్షేమ పథకాలను పక్కనపెట్టి ఆంధ్రప్రదేశ్ చరిత్రలో మైలురాయి నిలిచే విధంగా కుప్పంలో అమరావతిని అభివృద్ధి చేసే నవ్యాంధ్ర నిర్మాత నారా చంద్రబాబు నాయుడును, ప్రశ్నించే తత్వం తో ముందుకొచ్చిన పిఠాపురంలో పోటీ చేసిన జనసేనాని అధినేత పవన్ కళ్యాణ్, మంగళగిరిని మోడలుగా చేస్తానని శపథం చేసిన నారా లోకేష్ ను గెలిపించడంతో ఆంధ్ర ప్రదేశ్ తోపాటు మంగళగిరి నియోజకవర్గం ప్రజలకు ఆనందానికి హద్దులు లేవు. నారా లోకేష్ భారీ గెలుపుతో దుగ్గిరాల గ్రామంలో నీ తెలుగు తమ్ముళ్లు హుషారుగా రోడ్లపై ఈలలు వేస్తూ పారా ఉషార్‌తో సందడి సందడి చేశారు. ఇంతటితో వైసిపి ప్రభుత్వ దరిద్రం పోయిందని అన్నారు. 2019 ఎన్నికల్లో ఓటమి చెందిన లోకేష్‌ను 2024లో భారీ మెజార్టీతో గెలిపించి సంబరాలలో మునిగి తేలుతున్నారు.

## వైభవంగా ఆంజనేయస్వామి కళ్యాణం

**గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్**



స్థానిక మారుతీనగర్ మారుతీ దేవాలయంలో హనుమత్ జయంతి సందర్భంగా మంగళవారం స్వామి కళ్యాణం వైభవంగా జరిగింది. స్వామి మూల విరాట్‌కు మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, నాగవల్లీ దళార్చన, సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం జరిగింది. ఉత్సవమూర్తులకు కళ్యాణం నిర్వహించారు. కళ్యాణోత్సవంలో అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. కళ్యాణోత్స వంలో పాల్గొన్న భక్తులకు అన్నప్రసాదవితరణ జరిగింది. కార్యక్రమాన్ని ఆలయ కమిటి కార్యదర్శి తంగిరాల శ్రీనివాస్ పర్యవేక్షించారు.

గుంటూరు ,నరసరావుపేట

## పార్లమెంటు స్థానాలు తెదేపా కైవసం





**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఉమ్మడి గుంటూరు జిల్లాలోని నరసరావుపేట, గుంటూరు పార్లమెంటు స్థానాలను తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు భారీ మెజార్టీతో కైవసం చేసుకున్నారు, నరసరావుపేట స్థానం నుంచి తెదేపా అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు తన సమీప ప్రత్యర్థి అనిల్ కుమార్ యాదవ్ పై 1,59,729 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. గుంటూరు పార్లమెంటుకు పోటీ చేసిన టీడీపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ 3లక్షల 40వేలకు పైగా ఓట్లతో విజయం సాధించారు. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో లావు శ్రీకృష్ణదేవరాయలు నరసరావుపేట పార్లమెంట్ నుంచి వైకాపా అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు. ఆ తర్వాత ఇటీవల తెదేపాలో చేరి నరసరావుపేట పార్లమెంటు నుంచి ఆ పార్టీ తరపున పోటీ చేసి రెండోసారి ఎంపీగా ఘన విజయం సాధించారు. దీంతో తెదేపా నేతల్లో హర్షం వ్యక్తం అవుతోంది. ప్రస్తుతం ఎంపీగా ఉన్న లావు శ్రీకృష్ణదేవరాయలు నరసరావుపేట పార్లమెంటు పరిధిలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసి మంచి గుర్తింపు పొందారు. గెలుపొందిన కృష్ణదేవరాలకు రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బి లాత్కర్ డిక్లరేషన్ పత్రాన్ని అందజేశారు. ఇక గుంటూరు పార్లమెంట్ నుంచి తెదేపా అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ సుమారు రెండు లక్షల ఓట్లకు పైగా విజయం సాధించారు. దీంతో తెదేపా వర్గాల్లో ఆనందం వ్యక్తమవుతోంది. గుంటూరు పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో కూడా అసెంబ్లీ అభ్యర్థులుగా పోటీ చేసిన తెదేపా అభ్యర్థులు ఘన విజయం సాధించారు.

## పశ్చిమలో గళ్ళా మాధవికి రికార్డు మెజార్టీ

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



గుంటూరు జిల్లా చరిత్రలో గుంటూరు జిల్లా పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి సరికొత్త రికార్డు సృష్టించారు. మహిళా ఎమ్మెల్యేల్లో అత్యధిక మెజార్టీ సాధించారు. గుంటూరు జిల్లాలో నారా లోకేష్ తరువాత 51150 ఓట్ల మెజార్టీ సాధించారు. తొలిసారి రాజకీయాల్లోకి వచ్చినప్పటికీ చరిత్ర సృష్టించారు. కౌంటింగ్ సెంటర్లో గెలుపు ధృవీకరణ పత్రం అందుకున్న తరువాత గుంటూరు పశ్చిమ టిడిపి ఎమ్మెల్యే గళ్ళా మాధవి తనను కలిసిన మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. గతంలో ఎన్నడూ లేని విధంగా తనకు భారీ మెజార్టీని కట్టబెట్టిన గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ప్రజలు, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. వారు చూపించిన ప్రేమ అప్యాయత మరువలేనివని, కంటికి రెప్పలా కాపాడుకుంటానని టిడిపి ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. గుంటూరు జిల్లా చరిత్రలో ఒక మహిళా అభ్యర్థిగా తనకు ఇంత పెద్దమెజార్టీ రావడం అనందంగా ఉందని తెలిపారు. దీనికి నియోజకవర్గ ప్రజలు, తెలుగుదేశం కార్యకర్తల త్యాగనిరతి, కృషి పట్టుదల, అందులోనూ ప్రత్యేకంగా మహిళలు, యువత కారణమని పేర్కొన్నారు. ఎన్నికల వరకే రాజకీయాలని, ప్రజాప్రతినిధిగా తాను గుంటూరు పశ్చిమ నియోజకవర్గం అభివృద్ధి కోసం కట్టుబడి ఉంటానని హామీనిచ్చారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారిని గుర్తుపెట్టుకుంటానని, వారికి సరైన సమయంలో తగు న్యాయం చేస్తానని హామీనిచ్చారు. వీరితోపాటు తన విజయంలో భాగస్వాముల్కైన ప్రభుత్వ ఉద్యోగులు, సిబ్బందికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. తన విజయంలో సహకరించిన మీడియా ప్రతినిధులకూ ప్రత్యేక అభినందనలు తెలిపారు. వారి సంక్షేమం కోసం ప్రభుత్వంతో కలిసి వారికి న్యాయం జరిగేలా చూస్తానని ప్రకటించారు.

# గుంటూరు, పల్నాడు జిల్లాల్లో కూటమి క్లీన్ స్వీప్

(మొదటి పేజీ తరువాయి)

తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టే విధంగా ఓట్లు గుమ్మరించారు. తెనాలి శ్రావణ్ కుమార్ గత ఐదు సంవత్సరాలు అమరావతి రైతులకు అండగా నిలిచారు. అదే విధంగా తెలుగుదేశం పార్టీ జనసేన బిజెపి నాయకులు అమరావతి రైతులు పక్షాన నిలిచారు అదే విధానాన్ని కొనసాగిస్తూ ఓటర్లు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి తెనాలి శ్రావణ్ కుమార్ పట్టం కట్టారు. తెనాలి శ్రావణ్ కుమార్ అమరావతి ప్రాంత రైతులకు తాడికొండ నియోజకవర్గ ప్రజలకు జనసేన బిజెపి నేతలకు శుభాకాంక్షలు తెలియజేశారు. అందరి ఐకమత్యంతోనే రాష్ట్రంలోని అరాచక పాలనకు శరమగీతం పాడమని అన్నారు అందరి సహాయ సహకారాలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని అన్నారు. ఈనెల తొమ్మిదో తారీఖున అమరావతి ప్రాంతంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకార మహెూత్సవాన్ని జరపనున్నట్లు పార్టీ శ్రేణులు తెలిపాయి.

**భారీ మెజార్టీతో నారా లోకేష్ గెలుపు**

మంగళగిరిలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా లోకేష్ భారీ మెజార్టీతో విజయం సాధించారు. నారా లోకేష్ 91413 మెజార్టీ లభించింది. దీంతో యువ నేత చరిత్ర సృష్టించారు. లోకేష్ గెలుపుతో మంగళగిరిలో టిడిపి శ్రేణుల సంబరాలు చేసుకున్నాయి. లోకేష్ పై మురుగుడు లావణ్య వైకాపా అభ్యర్థిగా పోటీ చేసి ఓటమిపాలయ్యారు. నారా లోకేష్ తన సమీప వైసీపీ పార్టీ మురుగుడు లావణ్యపై 91413 వేల భారీ మెజారిటీతో ఘన విజయం సాధించారు. తెదేపా వర్గాల్లో పూర్తి హర్షం వ్యక్తం అవుతుంది.

**తెనాలిలో నాదెండ్ల మనోహర్ ఘన విజయం**

తెనాలి నియోజకవర్గం నుంచి జనసేన పార్టీ అభ్యర్థి నాదెండ్ల మనోహర్ 48,112 ఓట్ల మెజార్టీతో ప్రత్యర్థి వైకాపా అభ్యర్థి అన్నా బత్తుని శివకుమార్ పై భారీ మెజార్టీతో గెలుపొందారు. నాదెండ్ల గెలుపుతో తెనాలి లో తెదేపా జనసేన శ్రేణులు సంబరాలు జరుపుకుంటున్నాయి. నాదెండ్ల మనోహర్ కు 1,23,961 ఓట్లు రాగా అన్నాబత్తుని శివకుమార్ కు 75,849 ఓట్లు వచ్చాయి.బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థి కారుమంచి సునీల్ సందీప్ కు 2,188 ఓట్లు రాగా నోటాకు 1,412 ఓట్లు వచ్చాయి

**41876 ఓట్ల మెజార్టీతో రామాంజనేయులు గెలుపు**

ప్రతిపాడు నియోజకవర్గంలో ఎన్డీఏ కూటమి టిడిపి అభ్యర్థి బూర్ల రామాంజనేయులు ఘన విజయం సాధించారు. సమీప ప్రత్యర్థి బలసాని కిరణ్








కుమార్ పై 41,876 ఓట్ల మెజార్టీతో భారీ విజయాన్ని నమోదు చేసుకున్నారు. నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ బూత్ లతో పాటు దాదాపు అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఆయన ఆధిక్యత కనబరచటం విశేషం. గెలుపోటములు శాసించే గుంటూరు రూరల్ మండలంలో రామాంజనేయులు అత్యధిక మెజార్టీని సాధించారు. టిడిపికి జనసేన తోడు కావడంతో ఆయన విజయం ఏకపక్షంగా సాగింది. ఒక్క రూరల్ మండలంలోని రామాంజనేయులు %దీ౨% 22,247 మెజార్టీ సాధించారు. మిగిలిన వట్టి చెరుకూరు మండలంలో 6611, ప్రత్తిపాడు మండలంలో 3002, పెదనందిపాడు మండలంలో 4923, కాకుమాను లో 5093 చొప్పున మెజార్టీ ఓట్లు వచ్చాయి. 2019 లో ప్రతిపాడు నుంచి పోటీ చేసిన సుచరిత సుమారు 7,300 ఓట్లతో విజయం సాధించారు. అధికంగా సుచరిత పార్టీ ఆదేశానుసారం తాడికొండ నుంచి బరిలోకి దిగారు. అనంతరం విజయవాడకు చెందిన బలసాని కిరణ్ కుమార్ పత్తిపాడు నుంచి బరిలోకి దిగారు. ఆయన వెంట ఉన్న కొందరు చోటా నాయకులు అత్యుత్సాహం వల్లే ఆయన ఓటుపోయారని విమర్శలు ఉన్నాయి. కొందరు నేతలు అయితే మనం అధిక మెజార్టీతో గెలుస్తున్నాం అంటూ ఆయన్ని మోసం చేశారని అపవాదులు ఉన్నాయి. నియోజకవర్గానికి కొత్త కావడంతో సొంత పార్టీ చోటా నాయకులే ఆయనకి తప్పుడు సలహాలు.. సూచనలు ఇచ్చి వక్రమార్గంలో నడిపించారని సొంత పార్టీ నాయకులే బహిరంగ విమర్శలు చేయటం విశేషం. నియోజకవర్గం ఏర్పడినాక టిడిపి అభ్యర్థి రామాంజనేయులు భారీ మెజార్టీ సాధించటం రికార్డ్ అని కూటమి నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**గళ్ళా మాధవి భారీ విజయం**

గుంటూరు పశ్చిమ నియోజకవర్గం నుంచి గళ్ళ మాధవి తెదేపా అభ్యర్థిగా భారీ మెజారిటీతో విజయం సాధించారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడుదల రజనీపై 49 వేల ఓట్లకు పైగా మెజార్టీతో విజయం సాధించారు. ఈ సందర్భంగా ఆమెను పలువురు తెదేపా నేతలు అభినందించారు.

పల్నాడు జిల్లాలో తెదేపా విజయ దుందుభి

**నరసరావుపేట పార్లమెంటు పరిధిలో అన్ని స్థానాలు తెదేపా కైవసం**

పల్నాడు జిల్లాలోని నరసరావుపేట పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో ఉన్న అన్ని స్థానాలను తెదేపా పార్టీ కైవసం చేసుకుంది. గెలుపొందిన తెదేపా అభ్యర్థులు అందరూ భారీ మెజార్టీతో వైకాపా అభ్యర్థులకు చుక్కలు చూపించారు. తెదేపా అభ్యర్థుల వివరాలు ఎలా ఉన్నాయి. సత్తెనపల్లి నియోజకవర్గం నుంచి రాష్ట్ర జలవనుల శాఖ మంత్రి అంబటి రాంబాబు పై టిడిపి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ 27196 ఓట్లతో విజయం సాధించారు. చిలకలూరిపేట టిడిపి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు 32031 ఓట్లతో భారీ మెజార్టీతో గెలుపొందారు. నర్సరావుపేట అసెంబ్లీ స్థానం నుంచి టిడిపి అభ్యర్థి చదలవాడ.అరవింద్ బాబు 19,000 ఓట్ల మెజారిటీతో విజయ సాధించారు. పెదకూరపాడులో టిడిపి అభ్యర్థి.భాష్యం ప్రవీణ్.కు 20480 ఓట్ల. మెజార్టీ దక్కింది. గురజాలలో టిడిపి అభ్యర్థి.యరపతినేని శ్రీనివాసరావు 29,100 ఓట్ల. మెజారిటీతో విజయం సాధించారు. వినుకొండ అసెంబ్లీ స్థానం నుంచి టిడిపి అభ్యర్థి.జివి అంజినేయులు 31,700 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందారు. మాచర్ల. నియోజకవర్గం నుంచి టిడిపి అభ్యర్థి.. జూలకంటి.బ్రహ్మా రెడ్డి భారీ విజయం సాధించారు. మెజార్టీ 32324 ఓట్లు దక్కాయి. వైకాపా అరాచకాలను మాచర్ల నియోజకవర్గంలో కట్టడి చేయడంలో జూలకంటి ఎన్నికల సమయంలో విజయం సాధించారు.

## 91,447 ఓట్ల మెజారిటీతో చరిత్రని తిరగరాసి లోకేష్

**నియోజకవర్గం ఏర్పడిన తరువాత ఇదే అత్యధిక మెజారిటీ**

**72 ఏళ్ల మంగళగిరి నియోజకవర్గ ఎన్నికల చరిత్రలో నారా లోకేష్ రికార్డ్**



**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** మంగళగిరి నియోజకవర్గ 72 ఏళ్ల ఎన్నికల చరిత్రలో తిరుగులేని మెజారిటీ సాధించి విజేతగా నారా లోకేష్ నిలిచి రికార్డు నెలకొల్పారు. 1952లో మంగళగిరి నియోజకవర్గానికి జరిగిన తొలి ఎన్నిక నుంచి ఇప్పటివరకూ అంటే 2024 సంవత్సరం వరకూ పోటీ చేసిన అభ్యర్థులలో అత్యధిక మెజారిటీ 91,447ఓట్ల రికార్డు నారా లోకేష్ సాధించారు. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి రాజ్యాంగం అమలు అయ్యాక, అప్పటి మదరాసు రాష్ట్రంలో భాగమైన మంగళగిరి నియోజకవర్గంలో 1952లో తొలిసారి ఎన్నికల్లో సీపీఐ అభ్యర్థిగా పోటీ చేసిన డి లక్ష్మయ్య 17265 ఓట్ల మెజారిటీతో గెలిచారు. ఇదే ఇప్పటివరకూ మంగళగిరి నియోజకవర్గ ఎమ్మెల్యేగా అత్యధిక మెజారిటీ రికార్డు. 2024 ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా పోటీ చేసిన నారా లోకేష్ మొత్తం 167710 ఓట్లు సాధించి తన ప్రత్యర్థి వైసీపీ అభ్యర్థి మురుగుడు లావణ్యపై 91,447 ఓట్ల మెజారిటీతో ఘనవిజయం సాధించారు. మంగళగిరి నియోజకవర్గం 72 ఏళ్ల రికార్డుని అధిగమించిన నారా లోకేష్ సరికొత్త ట్రెండ్ సృష్టించారు.

## తాడికొండతో శ్రావణ్ కుమార్ గెలుపు

**39,316 ఓట్లు మెజారిటీ**



**తాడికొండ, మేజర్ న్యూస్ :** తాడికొండ నియోజకవర్గ శాసనసభ్యులుగా తెనాలి శ్రావణ్ కుమార్ రెండవ పర్యాయం గెలుపొందారు. తన సమీప ప్రత్యర్థి మేకతోటి సుచరితపై 39,316 ఓట్లతో గెలుపొందారు. శ్రావణ్ కుమార్‌కు 1, 08, 346 ఓట్లు రాగా సుచరితకు 69 ,0 30 ఓట్లు వచ్చాయి. అత్యధికంగా తుళ్లూరు, తాడికొండ మండలాలలో ఓట్లు వచ్చాయి. మేడికొండూరు ఫిరంగిపురం మండలాలలో స్వల్ప మెజార్టీ వచ్చింది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మంచాల సుశీల రాజాకు 2492 ఓట్లు రాగా బీఎస్పీ అభ్యర్థి శృంగారపాటి బాబురావు కు 759 ఓట్లు వచ్చాయి. ఉదయం 10 గంటల నుండి శ్రావణ కుమార్ 18 రౌండ్ లలో లీడింగ్ లో ఉండటంతో నియోజకవర్గంలో నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. ఫ్యాన్ రెక్కలను విరగగొట్టి రహదారిపై నిరసన చేపట్టారు. తెలుగు యువత కేరింతలు కొట్టారు. బాణాసంచా కాల్చారు. మిఠాయిలు పంచిపెట్టారు. శ్రావణ్ కుమార్ విజయం చారిత్రాత్మక విజయమని పలువురు నాయకులు కొనియాడారు. అమరావతి రాజధానికి పూర్వ వైభవం రానున్నదని ఆశాభావం వ్యక్తం చేశారు.

## లాలుపురంలో జనసేన భారీ ఊరేగింపు



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** గుంటూరు రూరల్ మండలం లాలుపురం గ్రామంలో మంగళవారం జనసేన పార్టీ విజయోత్సవ ర్యాలీ ఘనంగా జరిగింది. జై పవన్ కళ్యాణ్, జై జనసేన అంటూ యువకులు పార్టీ జెండాలు చేత పట్టుకొని గ్రామంలో కలియ తిరిగారు. భవిష్యత్తులో కాబోయే సీఎం పవన్ కళ్యాణ్ అని ఆశావం వ్యక్తం చేశారు. పాటిమీద ఆంజనేయస్వామి ఆలయం వద్ద మహిళలు 101 కొబ్బరికాయలు కొట్టి పవన్ కళ్యాణ్ గెలుపు మొక్కు తీర్చారు.

## గుంటూరు, పల్నాడు జిల్లాల అభ్యర్థుల మెజారిటీ

గుంటూరు, మేజర్ న్యూస్ : గుంటూరు తూర్పు టిడిపి నసీర్ అహ్మద్ విజయం 31351, గుంటూరు వెస్ట్ టిడిపి మాధవి విజయం 49,722, తెనాలి జనసేన నాదెండ్ల మనోహర్ విజయం 48112, తాడికొండ టిడిపి తెనాలి శ్రావణ్ కుమార్ విజయం 39000, ప్రత్తిపాడు టిడిపి బూర్ల రామాంజినేయులు విజయం 41151, పొన్నూరు టిడిపి ధూళిపాళ్ల నరేంద్ర విజయం 32,000, మంగళగిరి టిడిపి లోకేష్ ఆధిక్యం 83,500, పల్నాడు జిల్లా, టిడిపి కన్నా లక్ష్మీనారాయణ విజయం 27196, చిలకలూరిపేట టిడిపి ప్రత్తిపాటి పుల్లారావు విజయం 32031, నర్సరావుపేట టిడిపి అరవింద్ బాబు విజయం 19,000, పెదకూరపాడు టిడిపి భాష్యం ప్రవీణ్ విజయం 20480, గురజాల టిడిపి యరపతినేని శ్రీనివాసరావు విజయం 29,100, వినుకొండ టిడిపి జివి అంజినేయులు 31,700, మాచర్ల టిడిపి బ్రహ్మా రెడ్డి 32324ఓట్లతో విజయం.

# మన మంగళగిరి.. మన లోకేష్ !

**మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్**

మంగళగిరి ఎయిమ్స్.. రాజధాని అమరావతి ప్రాంతానికే మణిహారం. ఆ పక్కనే ఎకోపార్కు.. వేకువజామునే అనేకమంది వాకర్లు విచ్చేస్తుంటారిక్కడికి. ప్రవేశ ద్వారం వద్ద మన మంగళగిరి – మన ఎకోపార్కు.. అన్న స్లోగన్ చూసిన ప్రతిసారి వెనువెంటనే గుర్తుకొచ్చేది... మన మంగళగిరి– మన లోకేష్... అంతగా పెనువేసుకున్నదీ బంధం. గత ఐదేళ్లుగా అంటే 2019 అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయం ఎదురైన లోకేష్.. ఆయన మాటల్లో చెప్పాలంటే... తొలిరోజు బాధేసింది.. ఆ తర్వాత కసిని పెంచింది. ఎంతగానంటే... మంగళగిరి నియోజకవర్గ ప్రజానీకానికి చేరువయ్యేంత. అలా మంగళగిరిలో ఎవరికి ఏ కష్టమొచ్చినా.. నేనున్నాంటూ... ఇంచుమించుగా 29 సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో మంగళగిరి ప్రజలతో మమేకమయ్యారు లోకేష్. స్త్రీ శక్తి పేరిట మహిళలకు కుట్టు, బ్యూటీషియన్ కోర్సుల్లో శిక్షణ. నిపుణులైన మహిళలతో నిర్విరామంగా నియోజకవర్గ మహిళలు, యువతులు తమ కాళ్లపై తాము నిలబడి ఆర్థిక సాంత్వన పొందేలా.. వారి కుటుంబాలకు అండగా నిలిచేలా తీర్చిదిద్దడంతోపాటు ఉచితంగా కుట్టుమిషన్లు అందజేయడం... మంగళగిరి నియోజకవర్గ మహిళాలోకం దగ్గరయ్యేలా చేసింది. అలాగే మంగళగిరి నియోజకవర్గ యువతలో క్రీడాస్ఫూర్తిని రగిల్చేందుకు మంగళగిరి, తాడేపల్లి ప్రాంతాల్లో నారా లోకేష్ క్రీడాప్రాంగణాలు రూపుదాల్చాయి. అంతేకాదు వారిలో స్నేహభావం, పోటీతత్వం అలవడేలా భారీ నగదు బహుమతులతో



నియోజకవర్గస్థాయి క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్ పోటీల నిర్వహణ ద్వారా కుర్రకారు లోకేషన్నకు జైకొట్టింది. మంగళగిరి నియోజకవర్గంలో జరిగే వివాహ వేడుకల్లో వీలైనంత మేర నూతన వధూవరులకు పెళ్లికానుక పేరిట నూతన వస్త్రాలు అందజేస్తూ ఆత్మీయ బంధువై ఆ కుటుంబంలో ఓ సభ్యుడిగా అక్కున చేరేలా చేసింది. అలాగే ఎస్సీ కుటుంబాల్లో అయితే మరో అడుగు ముందుకేసి మంగళసూత్రం బహుమతిగా ఇస్తూ ఆ కుటుంబాలకు ఎంతగానో దగ్గరయ్యారు. చేతివృత్తులకు నిలయమైన మంగళగిరిలో ప్రధానంగా చేనేత కుటుంబాలకు అధునాతన రాట్నాలు అందజేస్తూ.. ప్రయోగాత్మకంగా ఆటోనగర్లో వీవర్ శాల ఏర్పాటు చేసి చేనేతల భవిష్యత్తుకు భరోసా కల్పించడం.. అలాగే స్వర్ణకారులకు వృత్తిపరికరాలు అందజేస్తూ.. అత్యంత చేరువకాగలిగారు. అలాగే హెయిర్

### ప్రజా హృదయాలను గెలుచుకున్న లోకేష్

సెలూన్లకు ఖరీదైన సెలూన్ చైర్ లను అందజేసి ప్రోత్సహించడం.. వెల్డింగ్ మిషన్ ల అందజేత ద్వారా ఆయా శ్రామికులకు ఆత్మీయ అండగా నిలిచారు. ఇక చిరువ్యాపారులకు... ఎంతగా దగ్గరయ్యారంటే... అనునిత్యం తలుచుకునేలా... తోపుడు బండ్లు, టిఫిన్ బండ్లు, ఇస్త్రీ బండ్లు ఇతోధికంగా అందజేసి.. ఏ ఒక్కరూ మరిచిపోలేనంత ఆత్మీయతను పెంచుకోగలిగారు. మంగళగిరి నియోజకవర్గ ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేశారు.. లోకేష్.. మంగళగిరి, తాడేపల్లిల్లో సంజీవని ఆరోగ్యకేంద్రాలు ఏర్పాటు చేసి.. ఉచితంగా మందులు ఇవ్వడంతోపాటు పలు రకాల టెస్టులుకూడా ఉచితంగా చేసేలా ఏర్పాట్లు చేసి వారి హృదయాల్లో సుస్థిరస్థానాన్ని పొందగలిగారు. అలాగే మొబైల్ వైద్యసేవలను అందుబాటులోకి తెచ్చి ఆరోగ్యప్రదాయినిగా నిలిచారు. అన్నిమతాల వారికి పర్వదినాల వేళ... వారి ఆనంద హేలలో భాగమయ్యారు... ఎంతగానంటే.. ఎప్పటికీ విడిపోనంత అనురాగబంధాన్ని ఏర్పర్చుకున్నారు. అంతేకాదు పేదకుటుంబాల్లో విషాధ వేళ.. ఓ కుటుంబ సభ్యుడిలా మట్టిఖర్చులకు చేయందించారు. పేదోడి ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్లు ఏర్పాటుచేసి ఎన్ని ఆటంకాలు కల్పించినా... మధ్యాహ్న వేళ చక్కటి భోజనమందిస్తూ ఎందరికో స్ఫూర్తిగా నిలిచారు. మరిక ఏ కూడలిలో చూసినా సిమెంటు బల్లలు కనిపిస్తుంటాయి కదూ... అక్కడ సేదదీరిన వారి మాటల్లో తప్పక గుర్తుకొస్తారు.. ఎవరంటే... మన మంగళగిరి.. మన లోకేష్ !

## చంద్రబాబు నివాసంలో సంబరాలు









**టిడిపి జనసేన బిజెపి కూటమి ఘన విజయంపై టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు నివాసంలో బుధవారం సంబరాలు జరిగాయి. నారా, నందమూరి కుటుంబ సభ్యులు, బంధువులు కేక్ కట్ చేసి పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. నారా చంద్రబాబు నాయుడు మనవడు దేవాన్ష్ కేక్ కట్ చేసి తాతకు, బంధువులకు కేక్ తినిపించారు.**

**- మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్**

# భారీ మెజార్టీతో ప్రత్తిపాటి విజయం

- ప్రతి రౌండ్‌లో అనూన్య మెజార్టీ
- 32,795 మెజార్టీతో నూతన చరిత్ర కు శ్రీకారం






చిలకలూరిపేట, మేజర్‌న్యూస్
చిలకలూరిపేట నియోజకవర్గంలో మాజీ మంత్రి, టీడీపీ అభ్యర్ది ప్రత్తిపాటి పుల్లారావు, సమీప ప్రత్యర్ధి వైసీపీకి చెందిన కావటి మనోహర్ నాయుడు పై 32,795 మెజార్టీతో ఆయన విజయం సాధించారు. ప్రతి రౌండ్ లోనూ ప్రత్తిపాటి పుల్లారావు అనూహ్యంగా మోజార్టీ సాధిస్తూ ఉండటంతో మూడు రౌండ్లకే ఆయన విజయం ఖరారైంది.

**ప్రతి రౌండ్‌లోనూ అన్యూహ్య మెజార్టీ....**

మొత్తం 18 రౌండ్ల ఓట్ల లెక్కింపుకు సంబంధించి ప్రత్తిపాటి పుల్లారావుకు ఈవీఎంల ద్వారా 1,08,438 ఓట్లు, పోస్టల్ ఓట్లు 1,447 వెరసి మొత్తం 1,09,885 ఓట్లు లభించాయి. కాగా ఆయనకు 56.8 శాతం ఓట్లు లభించినట్టైంది. వైఎస్సార్ సీపీ అభ్యర్ధి కావటి శివనాగ మనోహర్నాయుడుకు ఈవీఎం ద్వారా 76,343 ఓట్లు, పోస్టల్ ఓట్లు 747 వెరసి 77,090 ఓట్లు లభించాయి.దీంతో 39.85 శాతం ఓట్లు లభించినట్టైంది. దీంతో ప్రత్తిపాటి పుల్లారావు 32,795 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. మొత్తం 25 మంది అభ్యర్థులు పోటీలో ఉండగా ప్రధాన మైన రెండు పార్టీలు పోనూ మిగిలిన 23 మందికి కలిపి 5,698 ఓట్లు రాగా, నోటాకు 780 ఓట్లు లభించాయి. మొత్తం 25 మందికి ఈవీఎం ద్వారా 1,91,196 ఓట్లు, పోస్టల్ ఓట్లు 2,257 కలిపి మొత్తం 1.93.453 ఓట్లు పోలయ్యాయి.

**నియోజకవర్గ చరిత్రలో భారీ మెజార్టీ...**

నియోజకవర్గ చరిత్రలో ప్రత్తిపాటి నూతన చరిత్రను సృష్టించారు. ఒప్పటి వరకు ఎవరికీ రాని విధంగా ఏకంగా 32,795 ఓట్లు సాధించటం విశేషం. ప్రత్తిపాటి పుల్లారావుది ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ని బొబ్బేపల్లి గ్రామం. 1999లో తొలిసారిగా టీడీపీ తరుపున ఎమ్మెల్యేగా గెలుపొందిన ఆయన 1999 తర్వాత



2004లో జరిగిన ఆంధ్రప్రదేశ్ సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో మర్రి రాజశేఖర్ చేతిలో ఓడిపోయారు . 2009, 2014లో చిలకలూరిపేట నుంచి మళ్లీ ఎన్నికయ్యారు . 2014 మరియు 2019 మధ్య కాలంలో టీడీపీ హయాంలో వ్యవసాయశాఖ మంత్రిగా, పౌరసరఫరాల మంత్రిగా పనిచేశారు. 2019లో జరిగిన ఎన్నికల్లో విడదల రజిని చేతిలో పరాజయం పాలయ్యారు. ప్రత్తిపాటి పుల్లారావు తండ్రి పేరు సుబ్బారావు. ప్రత్తిపాటి భార్య ప్రత్తిపాటి వెంకటకుమారి. వీరికి ఇరువురు సంతానం. స్వాతి, శరత్ కుమార్‌లు ఉన్నారు. చీరాలలోని వీఆర్ ఎస్ అండ్ వైఆర్ ఎన్ కళాశాలలో బీకామ్ చదువు పూర్తి చేసి, చిలకలూరిపేటలో పత్తివ్యాపారం ప్రారంభించి ప్రజలకు చేరువయ్యారు. ప్రస్తుత ఎన్నికల్లో ఇప్పటి వరకు చిలకలూరిపేట నియోజకవర్గ చరిత్రలో రాని మెజార్టీని సాధించి రికార్డు సాధించారు.

**నియోజకవర్గంలో అంబరాన్నింటిన సంబరాలు...**

ప్రత్తిపాటి పుల్లారావు గెలుపుతో నియోజకవర్గంలో సంబరాలు అంబరాన్ని అంటాయి. అభిమానులు, కార్యకర్తలు, ప్రత్తిపాటి నివాసానికి చేరుకొని స్వీట్లు పంపిణీ చేశారు. జై తెలుగు దేశం అంటూ నినాదాలు చేశారు. ప్రత్తిపాటి పుల్లారావు సతీమణి ప్రత్తిపాటి వెంకటకుమారి వచ్చి అందరికి కృతజ్ఞతలు తెలిపారు. పలు ప్రాంతాల్లో నిషేదం ఉన్నా పెద్ద ఎత్తున్న బణాసంచా కాల్చి కార్యకర్తలు సందడి చేశారు.

**తిరిగి కొనసాగనున్న అభివృద్ధి...**

ఆయన పేరు చెబితే చాలు చిలకలూరిపేట నియోజకవర్గానికి చేసిన వందల కోట్ల అభివృద్ధి గుర్తుకువస్తుంది. అతని పేరు చెబితే పేదవాడి చెంతకు వైద్యాన్ని తెచ్చి, కార్పొరేట్ వైద్యాన్ని అందించిన వైనం గుర్తుకు వస్తుంది. గోతులతో నిండిన రోడ్ల స్థానంలో మిలలాడే మెరిసే సీసీరోడ్లు, దుర్భర జీవితాలు గడుపుతూ చిమ్మచీకటిలో దారి లేని రోడ్లతో ఉన్న పలు కాలనీల్లో వెలుగులు, అధునాతనంగా రూపుదిద్దుకున్న శ్మశానవాటికలు, అన్ని హంగులతో ప్రజలకు అందుబాటులో వచ్చిన అర్బన్ పోలీస్‌స్టేషన్ ఇలా చెప్పుకుంటూ పోతే ప్రత్తిపాటి చేసిన అనేక అభివృద్ధి పనులు వందల సంఖ్యలో గుర్తుకువస్తాయి. అందుకు అభివృద్ధికి శాశ్వత చిరునామాలా ప్రత్తిపాటిని పలువురు అభివర్ణిస్తుంటారు. ప్రస్తుతం ఆయన గెలుపుతో తిరిగి అదే తరహా అభివృద్ధి తిరిగి పరుగులు పెడుతుందని పలువురు భావిస్తున్నారు.

## ఆదరించిన ప్రతివక్కరికి అభివాదం

### నియోజకవర్గ అభివృద్ధే నాధ్యేయం: డాక్టర్ అరవింద్ బాబు

నరసరావుపేట, మేజర్‌న్యూస్
ప్రతిష్టాత్మక సార్వత్రిక ఎన్నికల్లో నరసరావుపేట నియోజకవర్గశాసనసభ టిడిపి అభ్యర్థిగా నన్ను ఆదరించి నా విజయానికి కారకులైన నియోజకవర్గ ప్రజానీకానికి నా అభివాదం అని ప్రస్తుత ఎన్నికల్లో విజయడంఖా మ్రోగించిన డాక్టర్ చదలవాడ అరవిందబాబు పేర్కొన్నారు. తనవిజయానికి పాటుపడిన ప్రజలకు ,ప్రజాప్రతినిధులందరికి మంగళవారం తన కృతజ్ఞతలు తెలిపారు. గెలిచానన్న ఆనందం కొద్దిరోజులేనని..నిరంతరం నియోజకవర్గ అభివృద్ధే తనధ్యేయమన్నారు. రాష్ట్ర రాజకీయాల్లో కీలకపాత్ర పోషించిన దివంగత మాజీమంత్రి కోడెల శివప్రసాదరావు తనకు మార్గనిర్ధేశకులన్నారు.ఎదిఏమైనా నాలాంటి అణగారినవర్గానికి చెందిన వ్యక్తిని గెలపించుకునేందుకు ప్రత్యక్షంగా, పరోక్షంగా సహాయసహకారాలందించిన ప్రతివక్కరికి జీవితాంతం రుణపడి వుంటానన్నారు.ఆయనతోపాటు టిడిపి నాయకులు గూడూరి శేఖర్, పులిమిరామిరెడ్డి ,వాసిరెడ్డి రవీంద్ర, కొల్లి.బ్రహ్మయ్య ,కడియం కోటిసుబ్బారావు ,కదం నాగజ్యోతి ,తదితరులున్నారు.



## టీడీపీ విజయంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు





వినుకొండ, మేజర్‌న్యూస్ రాష్ట్రంలో,నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా నియోజవర్గ కూటమి అభ్యర్థి జీవి ఆంజనేయులు సతీమణి మహిళా నాయకురాళ్లతో కలిసి మంగళవారం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జీవి ఆంజనేయులుకి 31700 మెజార్టీ ఇచ్చి ఘన విజయాన్ని సాధించడానికి దోహదపడిన ప్రతి ఒక్క ఓటర్ మహాశయులకి ధన్యవాదాలు తెలియజేశారు.ఇది ప్రజల విజయమని విజయంలో పాల్గొన్న ప్రతి నాయకుడు కార్యకర్తకి అండగా ఉంటామని ఆమె హామీ ఇచ్చారు.ప్రజల సమస్యల కోసం అహర్నిశలు పోరాడే ఆంజనేయులుకి నీకు సేవ చేసుకునే అవకాశం మరల ఇచ్చినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలోమహిళా కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# చారిత్రాత్మక తీర్పుతో చరిత్రను తిరగ రాసిన ఆంధ్ర ప్రజలు

వినుకొండ, మేజర్‌న్యూస్
ఆంధ్రప్రదేశ్ లో మే 13న జరిగిన అసెంబ్లీ మరియు పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ మంగళవారం ముగిసిందని,అందరూ ఊహించినట్టే ఆంధ్రప్రదేశ్ ప్రజలు చారిత్రాత్మకమైన తీర్పునిచ్చారని పట్టణ టిడిపి యువ నాయకులు జానీ భాష అన్నారు.రాష్ట్రంలో నియోజ కవర్గంలో తెలియజేసిన పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా అనేక వార్డులో తిరిగి సీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో వచ్చిన 150 సీట్లను మరిపించేలా అత్యధికంగా 165 పై చిలుకు సీట్లు ప్రజలు కూటమికి బహుమతిగా అందజేశా రన్నారు.ప్రజలు పరిపాలన చేతికి ఇచ్చేది ప్రజాస్వా మ్యం లో ప్రజలందరికీ సమన్యాయం చేసేందుకే కానీ అధికార మదంతో ప్రజల నెత్తి పైకెక్కి విర్రవీగుతానంటే ఓటు అనే బెత్తంతో నడ్డి విరగ్గొడతామని మరో మారు ప్రత్యక్షంగా వైసిపి ప్రభుత్వానికి ప్రజలు గుర్తు చేశారు.165 పై చిలు కు అసెంబ్లీ స్థానాలు 21 పార్లమెంటు స్థానాలు కూటమికి వచ్చిన శుభ సందర్భాన్ని పురస్కరించుకొని నారా చంద్ర బాబు నాయుడు ముఖ్యమంత్రిగా మరోసారి ప్రమాణ స్వీకా రం చేయనున్నారని,జనసేనా ని పవన్ కళ్యాణ్ ఉపముఖ్య మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారని, అదేవిధంగా వినుకొండ నియోజకవర్గం కూటమి అభ్యర్థి జీవి ఆంజనే యులు మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయ నున్న శుభ సందర్భాన్ని పురస్కరించుకొని వినుకొండ పట్ట ణంలోని ఓల్డ్ సిటీలో ఆయా వార్డులలో స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాళంగి శ్రీనివాసరావు ,20వ వార్డు ప్రెసి డెంట్ ముప్పూరి రాములు,15 వార్డు ప్రెసిడెం ట్ బత్తుల వెంకట్రావు,పారెళ్ళ సుబ్రహ్మణ్యం, పత్తేపురం గాలయ్య, మహిళా నాయకురాలు ముప్పూరి చౌడమ్మ, తుమ్మ వెంకట కోటమ్మ,టిడిపి నాయకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.







- భారీ మెజారిటీతో మాచర్ల టీడీపీకి పూర్వ వైభవం
- టీడీపీ గెలుపుతో కార్యకర్తలలో నూతన ఉత్సాహం

# పిన్నెల్లి కోటను బద్ధలుకొట్టిన బ్రహ్మారెడ్డి



కారంపూడి, మేజర్‌న్యూస్

పౌరుషనికి ప్రతీక పల్నాటి సీమ మాచర్ల నియోజకవర్గం గతంలో టీడీపీకి కంచుకోటగా ఉండేది అలాంటి కంచుకోట 2004 నుంచి 2024 వరకు సుమారు 20 సంవత్సరాలు ఇక్కడ టీడీపీ అభ్యర్థి ఓటమి పలు అవుతూ పిన్నెల్లి కుటుంబికులే ఎమ్మెల్యేలుగా గెలుస్తున్నారు. 2004లో పిన్నెల్లి. లక్ష్మరెడ్డి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసి విజయం సాధించారు. ఆ తరువాత 2009లో కాంగ్రెస్ అభ్యర్థిగా పిన్నెల్లి. రామకృష్ణరెడ్డి విజయం సాధించారు. రాజశేఖరరెడ్డి మరణంతరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరిన పిన్నెల్లి. రామకృష్ణరెడ్డి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయడంతో ఉపఎన్నికలు వచ్చాయి. ఉపఎన్నికలలో ఆ తరువాత జరిగిన ఎన్నికలలో పిన్నెల్లి కుటుంబికులే మాచర్ల రాజ్యం ఎలుతున్నారు. ఈసారి ఎన్నికలలో మాచర్ల టీడీపీ ఇంచార్జిగా జూలకంటి. బ్రహ్మనందరెడ్డిని చంద్రబాబు నియమించడంతో ఆ పార్టీ కార్యకర్తలలో నూతన ఉత్సాహం వచ్చింది. బ్రహ్మరెడ్డి కుటుంబం కూడా రాజకీయ కుటుంబం కావడంతో కార్యకర్తలు బ్రహ్మరెడ్డి వైపే మొగ్గు చూపారు. బ్రహ్మరెడ్డి తండ్రి స్వర్గీయ జూలకంటి. నాగిరెడ్డి, తల్లి దుర్గంబ లు సైతం ఎమ్మెల్యేలుగా పనిచేయడంతో మాచర్ల నియోజకవర్గంలో పిన్నెల్లికి దీటైన అభ్యర్థి బ్రహ్మరెడ్డి అయితే నే ఇక్కడ పార్టీ పుంజుకుంటుంది అన్నా ఉద్దేశంతో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు మాచర్ల టీడీపీ ఇంచార్జిగా బ్రహ్మరెడ్డిని నియమించారు. బ్రహ్మరెడ్డి ఇంచార్జిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి టీడీపీ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటూ ఒకవైపు కార్యకర్తలకు భరోసా ఇస్తూ మరో వైపు పార్టీని అభివృద్ధి పథంలో నడిపిస్తు ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేస్తూ అన్ని వర్గాలలో బ్రహ్మరెడ్డి సముచిత స్థానం పొంది ఇటీవల జరిగిన ఎన్నికలలో పిన్నెల్లి పై పోటీ చేసి సుమారు 33000 ఓట్లు సాధించడం అంతే చాలా అరుదైన రికార్డు అని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. మళ్ళీ తెలుగుదేశం పార్టీకి బ్రహ్మరెడ్డి ద్వారా పూర్వ వైభవం వచ్చిందని పార్టీలోని సీనియర్ నాయకులు చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా నాలుగు సార్లు విజయం సాధించిన పిన్నెల్లి కోటను బ్రహ్మరెడ్డి బద్దలు కొట్టారు అనడం అక్షరసత్యం. మాచర్ల నియోజకవర్గంలో టీడీపీ విజయం సాధించడంతో కార్యకర్తలలో నూతన జోష్ నెలకొంది.

## పెదకూరపాడులో టీడీపీ విజయోత్సవ ర్యాలీ



పెదకూరపాడు, మేజర్‌న్యూస్

సార్వత్రిక ఎన్నికల లెక్కింపులో పెద్దకూరపాడు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ప్రవీణ్ గెలుపొందడంతో పెద్దకూరపాడులో విజయోత్సవ ర్యాలీని మంగళవారం నిర్వహించారు టిడిపి జనసేన నాయకులు కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయోత్సవ సంబరాలను చేసుకున్నారు ఈ సందర్భంగా కేక్లను కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు తీన్మార్ వాయిద్యాలతో బాణసంచా కాల్పుల మధ్య ప్రారంభమైన ఈ ర్యాలీ పెదకూరపాడు గ్రామప్రవీదులలో పయనిస్తూ జై టిడిపి. జై జై టిడిపి. జై జనసేన జై బిజెపి అంటూ నినాదాలు చేస్తూ విక్టరీ సింబల్ చూపిస్తూ ర్యాలీ నిర్వహించారు.

## చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కొమ్మలపాటి







పెదకూరపాడు మేజర్ న్యూస్ ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో మంగళవారం ఎన్నికల కౌంటింగ్ లో కూటమిక్కి అత్యధిక సీట్లతో అత్యధిక మెజా ర్టీతో విజయకేతన్ ఎగరవేయడం జరిగింది ఈ సందర్భంగా గుంటూరు నగరం లోని ముత్యాల రెడ్డి నగరములో గల నందమూరి తారక రామారావు విగ్రహానికి నివాళు లర్పించి అనంతరం నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలా భిషేకం చేసిన పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్.

## ప్రత్తిపాటి పుల్లారావు32.795 భారీ మెజార్టీతో గెలుపు



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్

చిలకలూరిపేట టిడిపి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు పారే మెజార్టీతో గెలుపొందారు. సమీప వైసిపి అభ్యర్థి పై 32,795 మెజార్టీతో ఇప్పటివరకు స్వాతంత్రం వచ్చాక ఏ ఎమ్మెల్యే అభ్యర్థికి రాని మెజార్టీ ప్రత్తిపాటి పుల్లారావు అఖండ మెజార్టీతో గెలుపొందారు. మొత్తం 18 రౌండ్లు ఓట్ల లెక్కింపు జరగగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ప్రత్తిపాటికి ఈవీఎంల ద్వారా 108,438 ఓట్లు లభించాయి. మొత్తం 1,09,885 ఓట్లు లభించాయి, ప్రతిపాటికి 86,8 శాతం ఓట్లు లభించాయి.

## ఆర్వో చేతుల మీదుగా గెలుపు ధ్రువీకరణ పత్రాన్ని పొందుతున్న భాష్యం ప్రవీణ్



పెద్దకూరపాడు, మేజర్‌న్యూస్

గత నెలలో నిర్వహించిన అసెంబ్లీ ఎన్నికలు ఓటింగ్ని మంగళవారం జేఎన్టీయూ కాలేజీలో కౌంటింగ్ నిర్వహించగా ఉమ్మడి కూటమి అభ్యర్థి భాష్యం ప్రవీణ్ కు 21089 ఓట్లు మెజారిటీతో గెలుపొందగా పెదకూరపాడు నియోజకవర్గ ఎన్నికల అధికారి కందుల శ్రీరాముల చేతుల మీదగా గెలుపు ధృవీకరణ పత్రం అందుకుంటున్న కూటమి అభ్యర్థి భాష్యం ప్రవీణ్.

## శ్రీకృష్ణదేవరాయలకు శుభాకాంక్షలు తెలుపుతున్న కొమ్మలపాటి శ్రీధర్



పెదకూరపాడు, మేజర్‌న్యూస్

గత నెలలో జరిగిన అసెంబ్లీ లోక్సభ ఎన్నికల్లో మంగళవారం కౌంటింగ్ నిర్వహించగా నరసరావుపేట పార్లమెంటు అభ్యర్థి శ్రీకృష్ణదేవరాయలు అత్యధిక మెజార్టీతో గెలిచిన సందర్భంగా నరసరావుపేట పార్లమెంట్ ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు ని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ కొమ్మాలపాటీ శ్రీధర్.

## భాష్యం ప్రవీణ్ గెలుపుతో కేక్ కట్ చేస్తున్న గొట్టం భాస్కరరావు ,షేక్ జానీ, గుడిసె కిరణ్

పెదకూరపాడు (అమరావతి) మేజర్‌న్యూస్

గత నెలలో జరిగిన అసెంబ్లీ లోక్సభ ఎన్నికలకు పోటాపోటీన ఓటింగ్ జరగడం అందరికీ తెలిసిన విషయమే అదే స్థాయిలో మంగళవారం జరిగిన ఎన్నికల కౌంటింగ్ లు టిడిపికి అత్యధిక మెజార్టీ సీట్లు అదే స్థాయిలో అధిక మెజారిటీతో విజయకేతన్ ఎగరవేసిన భాష్యం ప్రవీణ్ కు మండల నాయకులు షేక్ జానీ గొట్టెం భాస్కరరావు నాగమణి గుడిసె కిరణ్ శుభాకాంక్షలు తెలిపి కేక్ కటింగ్ నిర్వహించారు ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకులు గొట్టం భాస్కరరావు వివాహ యానివర్సరీ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేసి సీట్లు పంపిణీ చేసిన మండల నాయకులు షేక్ జానీ గుడిసె కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## నా విజయంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు



పెదకూరపాడు, మేజర్‌న్యూస్

రాష్ట్రంలో,నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా నియోజవర్గ కూటమి అభ్యర్థి భాష్యం ప్రవీణ్ మంగళవారం వారికి కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నన్ను 21 089 ఓట్ల మెజార్టీ ఇచ్చి ఘన విజయాన్ని సాధించడానికి దోహదపడిన ప్రతి ఒక్క ఓటర్ మహాశయులకి ధన్యవాదాలు తెలియజేశారు. ఇది ప్రజల విజయమని విజయంలో పాల్గొన్న ప్రతి నాయకుడు కార్యకర్తకి అండగా ఉంటామని ఆమె హామీ ఇచ్చారు.ప్రజల సమస్యల కోసం అహర్నిశలు పోరాడతానని నాకు ఈ అవకాశం ఇచ్చింది మీకు సేవ చేసుకునే అవకాశం ఇచ్చినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.

# విద్య, ఉద్యోగ సమాచారం



**ఏపీ పాలిసెట్ 2024 కౌన్సెలింగ్ షెడ్యూల్**

ఆంధ్రప్రదేశ్ పాలిటెక్నిక్ కాలేజీల్లో 2024-25 విద్యా సంవత్సరానికి ప్రవేశాలకు సంబంధించి కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదలైంది. ఈ షెడ్యూల్ ప్రకారం మే 23 న కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభం అయింది. ధ్రువపత్రాల పరిశీలన మే 27 నుంచి జూన్ 3 వరకు చేపడతారు. మే 31 నుంచి జూన్ 5వ తేదీ వరకు వెబ్ ఆప్షన్ల ఎంపికకకు అవకాశం కల్పించారు. జూన్ 7న సీట్ల కేటాయింపు ఉంటుంది. జూన్ 10 నుంచి 14 వరకు విద్యార్థులు సీట్లు పొందిన కాలేజీల్లో ప్రవేశాలు పొందాలి. విద్యార్థులు సీటు పొందిన కాలేజీల్లో వ్యక్తిగతంగా లేదంటే ఆన్‌లైన్ విధానం ద్వారా రిపోర్టు చేయాల్సి ఉంటుంది. జూన్ 10 నుంచి తరగతులు ప్రారంభమవుతాయి. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ కాలేజీలు మొత్తం 267 ఉన్నాయి. వాటిల్లో మొత్తం 82,870 సీట్లు అందుబాటులో ఉన్నాయి.

**తెలంగాణ ఈసెట్ 2024 కౌన్సెలింగ్ తేదీలు....**

మొత్తం రెండు దశల్లో ఈ సెట్ కౌన్సెలింగ్ ప్రక్రియ జరుగుతుంది. తొలిదశ కౌన్సెలింగ్ జూన్ 8వ తేదీ నుంచి ప్రారంభం అవుతుంది. 11వ తేదీ వరకు అభ్యర్థులు స్లాట్ బుకింగ్ చేసుకునే అవకాశం ఉంటుంది.

- తొలి విడతలో స్లాట్ బుక్ చేసుకున్న విద్యార్థులకు జూన్ 10వ తేదీ నుంచి జూన్ 12వ తేదీ వరకు సర్టిఫికేట్ వెరిఫికేషన్ నిర్వహిస్తారు.
- జూన్ 10 నుంచి 14వ తేదీ వరకు వెబ్ ఆప్షన్ల నమోదుకు అవకాశం ఉంటుంది.
- జూన్ 18వ తేదీన ఫస్ట్ ఫేజ్ సీట్ల కేటాయింపు ఉంటుంది.
- ఈసెట్ 2024 తుది విడత కౌన్సెలింగ్ జులై 15 నుంచి 25 వరకు జరుగుతుంది. జూలై 21వ తేదీన తుది విడత సీట్లను కేటాయిస్తారు
- జూలై 21 నుంచి 23 మధ్యన విద్యార్థులు రిపోర్టింగ్ చేయాలి.
- జులై 24న స్పాట్ ప్రవేశాలకు సంబంధించిన మార్గదర్శకాలు విడుదల చేస్తారు. జులై 30వ తేదీకి స్పాట్ అడ్మిషన్లు పూర్తవుతాయి.

**తెలంగాణ పాలిసెట్ 2024 కౌన్సెలింగ్ షెడ్యూల్**

- జూన్ 20 నుంచి కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభం కానుంది
- జూన్ 22 నుంచి తొలి విడత వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవచ్చు
- తొలివిడత సీట్ల కేటాయింపు జూన్ 30న ఉంటుంది
- పాలీసెట్ చివరి విడత కౌన్సెలింగ్ జులై 7న మొదలై 16వ తేదీతో ముగుస్తుంది.
- జులై 15 నుంచి పాలిటెక్నిక్ డిప్లొమా విద్యా సంవత్సరం మొదలవుతుంది
- జులై 21 నుంచి 24 వరకు అంతర్గత స్లైడింగ్ ప్రక్రియ నిర్వహిస్తారు.

**జూన్ 3 నుంచి తెలంగాణ టెన్త్ సప్లిమెంటరీ పరీక్షలు..**

తెలంగాణ రాష్ట్రంలో పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 3వ తేదీ నుంచి జూన్ 13వ తేదీ వరకు నిర్వహిస్తారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి. రూ.50 ఆలస్య రుసుముతో పరీక్ష తేదీకి రెండు రోజుల ముందు వరకు పరీక్ష ఫీజు చెల్లించే అవకాశం కల్పించారు.

**తెలంగాణ పదో తరగతి 2024 అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల టైం టేబుల్..**

| | |
|---|---|
| జూన్ 3వ తేదీ | తెలుగు, ఫస్ట్ ల్యాంగ్వేజ్‌లో కాంపోజిట్‌కోర్సు-1, కాంపోజిట్ కోర్సు-2 పరీక్షలు |
| జూన్ 5వ తేదీ | సెకండ్ ల్యాంగ్వేజ్ |
| జూన్ 6వ తేదీ | ఇంగ్లీష్ |
| జూన్ 7వ తేదీ | గణితం |
| జూన్ 8వ తేదీ | భౌతికశాస్త్రం |
| జూన్ 10వ తేదీ | జీవశాస్త్రం |
| జూన్ 11వ తేదీ | సాంఘికశాస్త్రం |
| జూన్ 12వ తేదీ | ఓఎస్ఎస్‌సీ ప్రధాన భాష (సంస్కృతం, అరబిక్) పేపర్-1 |
| జూన్ 13వ తేదీ | ఓఎస్ఎస్‌సీ ప్రధాన భాష (సంస్కృతం, అరబిక్) పేపర్-2 |



**టీటీడీ జూనియర్ కాలేజీల్లో అడ్మిషన్లు..**

తిరుమల తిరుపతి దేవస్థానం- టీటీడీ నుంచి జూనియర్ కాలేజీల్లో అడ్మిషన్లకు నోటిఫికేషన్ విడుదలైంది. ఈ నోటిఫికేషన్ ద్వారా తిరుపతిలోని శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాల, శ్రీ వేంకటేశ్వర జూనియర్ కళాశాలలో 2024 - 25 విద్యా సంవత్సరానికి ప్రవేశాలు కల్పిస్తారు.

మే 15వ తేదీ నుంచి దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమవుతుంది. మే 31 దరఖాస్తులకు చివరితేది. అర్హులైన విద్యార్థులు ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చు.

**దరఖాస్తు విధానం :**

https://admission.tirumala.org వెబ్ సైట్ లో టీటీడీ ఆధ్వర్యంలోని రెండు జూనియర్ కళాశాలల్లో ఉన్న గ్రూప్‌లు, అందుబాటులో ఉన్న సీట్లు, ప్రవేశానికి అర్హతలు, సీట్ల భర్తీ విధానం, మార్గదర్శకాలు తదితర వివరాలు కనిపిస్తాయి. విద్యార్థులు నమోదు చేసిన వివరాల ప్రకారం గడువు ముగిశాక వారి ప్రతిభ, రిజర్వేషన్ ఆధారంగా ఆయా కాలేజీల్లో సీటు కేటాయించి, విద్యార్థులకు ఎస్ఎమ్ఎస్ పంపుతారు.



**జూన్ రెండోవారంలో ఎంబీబీఎస్ అడ్మిషన్ల ప్రక్రియ**

జూన్ రెండో వారంలో ఎంబీబీఎస్ అడ్మిషన్ల ప్రక్రియ మొదలవుతుంది. 2024-25 విద్యా సంవత్సరంలో కొత్తగా వైద్య కళాశాలల్లో అడ్మిషన్లకు పూర్తిస్థాయి అనుమతులను ఇవ్వనున్నారు. కొత్త కాలేజీలతోపాటు ఉమ్మడి రాష్ట్ర విభజన జరిగి పదేళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో తెలంగాణ విద్యార్థులకు అదనంగా సీట్లు అందుబాటు లోకి వచ్చే అవకాశముంది. తెలంగాణలో ములుగు, గద్వాల, నారాయణపేట, నర్సంపేట, మెదక్, భువనగిరి, కుత్బుల్లాపూర్, మహేశ్వరంలలో కొత్త వైద్య కళాశాలల ఏర్పాటుకు ఎన్ఎంసీ ప్రాథమిక అనుమతిచ్చింది. వీటి అనుబంధ ఆసుపత్రులలో వచ్చే విద్యా సంవత్సరం నాటికి సీట్లు పెరిగే అవకాశం ఉంది.

**తెలంగాణ పాఠశాలల అకడమిక్ క్యాలెండర్**

1 నుంచి 10వ తరగతులకు సంబంధించి తెలంగాణ పాఠశాలల అకడమిక్ క్యాలెండర్‌ను విద్యా శాఖ విడుదల చేసింది. దీనిప్రకారం ఈ విద్యాసంవత్సరంలో మొత్తం 229 రోజులు స్కూళ్లు పని చేస్తాయి.

- పాఠశాలలు 2024 జూన్ 12న ప్రారంభమై.. 2025 ఏప్రిల్ 23న ముగియనున్నాయి.
- 2025 ఏప్రిల్ 24 నుంచి 2025 జూన్ 11 వరకు అంటే 49 రోజులు వేసవి సెలవులు ఉంటాయి.
- 2024 అక్టోబర్ 2 నుంచి 14 వరకు పాఠశాలలకు దసరా సెలవులు ఇస్తారు.
- 2025 జనవరి 13 నుంచి 17 వరకు సంక్రాంతి సెలవులు ప్రకటించారు.
- ప్రతి రోజు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు 5 నిమిషాలు యోగా, మెడిటేషన్ క్లాసులు నిర్వహిస్తారు.
- ఫార్మేటివ్ అసెస్‌మెంట్ (FA)-1 ఎగ్జామ్స్ ను 2024 జూలై 31 లోగా, ఫార్మేటివ్ అసెస్‌మెంట్ (FA)-2 పరీక్షలను 2024 సెప్టెంబర్ 30 లోగా, సమ్మేటివ్ అసెస్‌మెంట్ (SA)-1 పరీక్షలను 2024 అక్టోబర్ 21 నుంచి అక్టోబర్ 28 వరకు, ఫార్మేటివ్ అసెస్‌మెంట్ (FA)-3 పరీక్షలను 2024 డిసెంబర్ 12 లోపు, ఫార్మేటివ్ అసెస్‌మెంట్ (FA)-4 పరీక్షలను 2025 జనవరి 29 లోపు, సమ్మేటివ్ అసెస్‌మెంట్ (SA)-2 పరీక్షలను 2025 ఏప్రిల్ 9 నుంచి 2024 ఏప్రిల్ 29 వరకు (1 నుంచి 9 తరగతులకు), ప్రీ ఫైనల్ (10వ తరగతి) పరీక్షలను 2024 ఫిబ్రవరి 28లోపు, బోర్డు పరీక్షలను 2025 మార్చి నెలలో నిర్వహిస్తారు.

**తెలంగాణ ఇంజనీరింగ్ కౌన్సెలింగ్ షెడ్యూల్**

తెలంగాణలో ఇంజినీరింగ్, అగ్రికల్చర్ అండ్ ఫార్మా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన టీఎస్ ఎప్‌సెట్ లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థుల ఇంజినీరింగ్ కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదల చేశారు. జూన్ 27వ తేదీ నుంచి ఇంజినీరింగ్ ప్రవేశాల ప్రక్రియ మొదలవుతుంది. ఇంజినీరింగ్ ప్రవేశాల ప్రక్రియ మొత్తం మూడు విడతల్లో జరగనుంది.

- జూన్ 30 నుంచి విద్యార్థులు మొదటి విడత వెబ్ ఆప్షన్లు ఇవ్వాలి.
- జులై 12వ తేదీన మొదటి విడత ఇంజినీరింగ్ సీట్ల కేటాయింపు ఉంటుంది.
- జులై 19 నుంచి ఇంజినీరింగ్ రెండో విడత కౌన్సెలింగ్ నిర్వహిస్తారు.
- రెండో విడత సీట్ల కేటాయింపు జులై 24వ తేదీన జరగనుంది.
- తుది విడత కౌన్సెలింగ్‌ను జులై 30 వతేదీన నిర్వహించి, ఆగస్టు 5వ తేదీన చివరి సీట్ల కేటాయింపు చేపడతారు.
- ఆగస్టు 12 నుంచి ఇంటర్నల్ స్లైడింగ్ ప్రక్రియను చేపట్టనున్నారు. దీనిని ఆన్‌లైన్‌లో కన్వీనర్ ద్వారా చేపడతారు.
- ఆగస్టు 16న ఇంటర్నల్ స్లైడింగ్ సీట్ల కేటాయింపు ఉంటుంది.
- ఆగస్టు 17న స్పాట్ అడ్మిషన్లకు మార్గదర్శకాలు విడుదల చేస్తారు.

**ఓఎంఆర్ పద్ధతిలో గ్రూప్ 1 ప్రిలిమ్స్..**

తెలంగాణలో గ్రూప్ 1 ప్రిలిమ్స్‌ను ఆన్‌లైన్‌లో నిర్వహించాలని భావించినప్పటికీ 4 లక్షలకుపైగా దరఖాస్తులు రావడంతో ఇంత మందికి ఆన్‌లైన్‌లో పరీక్షను నిర్వహించడం సాధ్యంకాదని, ఒక్కరోజులోనే పరీక్షను పూర్తి చేసేందుకు ప్రిలిమ్స్‌ను ఓఎంఆర్ పద్ధతిలో నిర్వహించాలని టీజీపీఎస్సీ నిర్ణయించింది.

- గ్రూప్ 1 ప్రిలిమ్స్ హాల్‌టికెట్లు జూన్ 1 నుంచి వెబ్‌సైట్లో అందుబాటులో ఉంచుతారు.
- ప్రిలిమ్స్ అనంతరం మెయిన్ పరీక్షలు అక్టోబరు 21న ప్రారంభంకానున్నాయి. మెయిన్ పరీక్షలు మొత్తం 7 పేపర్లకు జరుగుతాయి.
- ప్రిలిమినరీ పరీక్షలో జోన్లవారీగా పోస్టుల సంఖ్యకు అనుగుణంగా 1:50 నిష్పత్తిలో మెయన్ పరీక్షకు ఎంపిక చేస్తారు.

**అభ్యర్థులకు ముఖ్య సూచనలు..**

- గ్రూప్ 1 పరీక్ష సమయంలో వేలిముద్ర, ఫొటో బయోమెట్రిక్ తప్పనిసరిగా ఇవ్వాలని, ఇవ్వనివారిని అనర్హులుగా ప్రకటిస్తారు.
- అభ్యర్థులు పరీక్ష రోజు హాల్‌టికెట్ నంబరు, ఫొటో, పేరు, తండ్రి, తల్లి పేర్లు, పుట్టిన తేదీ, పరీక్ష కేంద్రం, జెండర్ వివరాలను ముద్రించిన ఓఎంఆర్ జవాబు పత్రం అందిస్తారు. ఇందులో ఏవైనా తప్పులుంటే వెంటనే ఇన్విజిలేటర్ దృష్టికి తీసుకెళ్లాలి. అప్పుడు వారు సాదా ఓఎంఆర్ పత్రాన్ని పొందాలి.
- జవాబుపత్రంలో జవాబులు గుర్తించేందుకు బ్లూ లేదా బ్లాక్ పెన్ను ఉపయోగించాలి.
- పరీక్ష పూర్తయిన తరువాత జవాబు పత్రాలను స్కానింగ్ చేసి, అభ్యర్థుల డిజిటల్ కాపీలు వెబ్‌సైట్లో పొందుపరుస్తారు.
- హాల్‌టికెట్‌తో పాటు అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా గుర్తింపు కార్డు అంటే పాస్‌పోర్టు, పాన్ కార్డు, ఓటర్ కార్డు, ఆధార్ కార్డు, ప్రభుత్వ గుర్తింపు కార్డు, డ్రైవింగ్ లైసెన్సు ఒరిజినల్ తీసుకురావాలి.
- పరీక్షకేంద్రానికి ఉదయం 9 గంటలకు చేరుకోవాలి. పరీక్ష కేంద్రం గేట్లు పది గంటలకు మూసివేస్తారు.
- అభ్యర్థుల బయోమెట్రిక్‌ను పరీక్ష కేంద్రంలో ఉదయం 9.30 నుంచి ప్రారంభిస్తారు. బయోమెట్రిక్ పూర్తయ్యేవరకు అభ్యర్థులెవరూ పరీక్ష కేంద్రం నుంచి బయటకు వెళ్లకూడదు.
- బయోమెట్రిక్‌లో ఫింగర్‌ప్రింట్ ఇబ్బంది ఎదురైతే.. అభ్యర్థి ఫొటో తీసుకుని, ఇంక్‌ప్యాడ్ ద్వారా వేలిముద్రను బయోమెట్రిక్‌గా తీసుకుంటారు.
- అభ్యర్థులు చేతులపై గోరింటాకు, టాటూలు వేసుకోరాదు
- టీఎస్పీయస్సీ గ్రూప్ 1కు దరఖాస్తులు చేసుకొన్న ఇన్ సర్వీసు ఉద్యోగులు ఎన్నికల విధుల్లో నిమగ్నమై ఉన్నందున ప్రిలిమినరీ పరీక్షలను కనీసం 2 నెలలు వాయిదా వేయాలని వినతి పత్రం అందజేశారు. దీంతో గ్రూప్ 1 పరీక్ష నిర్వహణపై అభ్యర్థుల్లో గందరగోళం నెలకొంది. దీనిపై స్పందించిన టీఎస్పీయస్సీ గ్రూప్ 1 పరీక్ష వాయిదా వేయబోమని, ఎట్టి పరిస్థితుల్లో నిర్వహిస్తామని వివరణ ఇచ్చింది.

# ప్రత్తిపాటి గెలుపులో అజిత్ కుమార్ పాత్ర

## పార్టీ విజయం కోసం పరితపించిన సంఘ సేవకుడు సింగ్ అజిత్ కుమార్



చిలకలూరిపేట మేజర్‌న్యూస్: కార్యకర్తలే కానున్న ఏకైక బలం అంటూ మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు తరచూ చెప్పేమాట. ఆయన కార్యకర్తలకు ఇచ్చే విలువ తోనే, ఎంతో మంది కార్యకర్తలు, నాయకులు ఆయన వెన్నంటి నిలిచారు. తాము సైతం అంటూ ప్రతి ఒక్కరూ తమ పరిధిలో పార్టీ విజయానికి వారధిలా మారారు. దీంతో టీడీపీ అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు అన్యూహ్య విజయం సాధించారు. పార్టీ విజయంలో అత్యంత కీలక పాత్ర పోషించిన వారిలో ఎన్‌ఆర్‌ఐ, సంఘ సేవకుడు సింగు అజిత్‌కుమార్ ఒకరు.

### పార్టీ విజయానికి అహర్నిశలు కృషి...

చిలకలూరిపేట మండలం మురికిపూడికి చెందిన సింగు అజిత్‌కుమార్ ఎన్‌ఆర్‌ఐ. అందరి యువకుల మాదిరి అమెరికాలో చదువుకొని సింగ్ అజిత్‌కూడా ఉన్నతస్థానంలో స్థిరపడ్డాడు. అయితే చిన్నతనం నుంచే మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అన్నా, టీడీపీ అన్నా అంతులేని అభిమానం.అందుకే ఎన్నికల ముందే స్వగ్రామానికి వచ్చాడు. ప్రత్తిపాటి పుల్లారావు తాను సైతం అంటూ పనిచేయాలని ఆకాంక్షించాడు. అందుకు తగ్గట్లే ప్రత్తిపాటి నుంచి ఆశీస్సులు లభించటం తో అహర్నిశలు టీడీపీ పటిష్టత కోసం ,ప్రత్తిపాటి పుల్లారావు గెలుపు కోసం పాటు పడ్డాడు. తనకు పరిచయం వందలాది కుటుంబాలను వ్యక్తిగతంగా కలిసారు. వేరే పార్టీలో ఉన్న వారిని, టీడీపీ లో చేర్పించారు. టీడీపీ గెలిస్తే, ప్రత్తిపాటి గెలిస్తే రాష్ట్రంలోనూ, చిలకలూరిపేట నియోజకవర్గంలోనూ జరిగే అభివృద్ధిని వివరించారు. అనేక మందిని ప్రత్తిపాటి చేతుల మీదుగా పార్టీలో చేర్పించారు. పార్టీలో చేరడమే కాకుండా పార్టీ ప్రచారంలో వారిని నిమగ్నం చేశారు. పల్లెల్లో మకాం వేసి అక్కడి పరిస్థితులను, వారి కష్టాలను అధ్యయం చేసి వారి కష్టాలను తీర్చటానికి కృషి చేస్తానని హామీలు ఇచ్చారు. అవసరమైన వారికి తాను వ్యక్తిగతంగా కూడా సహాయ సహకారాలు అందజేశారు.

### సేవా కార్యక్రమాలతో ముందడుగు...

.ఆలోచన మంచిదైతే ఆచరణ అంత సత్ఫలితాలు ఇస్తోంది. కార్యసాధకుడికి పట్టు వీడని గొప్ప సంకల్పం ఉండాలి. అటువంటి సంకల్పం ఉంటే సరిపోదు.పరిస్థితులు కలిసి రావాలి. కన్న తల్లిని, పుట్టిన ఊరును ఎవరూ మర్చిపోలేరు.. పుట్టిన ఊరికి ఏదో మంచి చేయాలని సంకల్పించాడు అజిత్‌కుమార్. ఇందుకు అనుగుణంగా ప్రణాళికలు రచించాడు. చిన్న పాయలా మొదలైన ఇతని సేవా ప్రస్థానం పేద ప్రజల పాలిటి కామధేనువైంది. అజిత్ ఫౌండేషన్ పేరుతో సంస్థను ప్రారంభించాడు. ముందుగా తన గ్రామంలో, పట్టణంలో, ఆ తర్వాత నియోజకవర్గంలో కష్టమని వచ్చిన వారిక ఆదరించాడు. చేయూత అందించి, భరోసాగా నిలబడ్డాడు. అతని చేయత ఎంతో మంది బాధితులకు ఇబ్బందులు తొలగించింది. తిరిగి మామాలుగా బ్రతకటానికి ధైర్యాన్ని ఇచ్చింది. అజిత్ చేస్తున్న సేవలకు మరికొంతమంది యవకులు సహకారం అందించారు. అజిత్‌తో కలిసి అడుగేశారు.

# కురుక్షేత్ర సంగ్రామంలో అంతిమంగా ధర్మమే గెలిచింది: జీవీ ఆంజనేయులు

వినుకొండ, మేజర్‌న్యూస్:కురుక్షేత్ర సంగ్రామంలో అంతిమంగా ధర్మమే గెలిచిందని, కూల్చివేతల ప్రభుత్వం చేసిన పాపాలతోనే కుప్పకూలి భూస్థాపితమైందన్నారు తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు, వినుకొండ కూటమి అభ్యర్థి జీవీ ఆంజనేయులు. నవ్యాంధ్రప్రదేశ్ ప్రజలంతా ఇక స్వేచ్ఛగా ఊపిరి పీల్చుకోవచ్చని, సైకో వైరస్‌కు సరైన మందు "చంద్రన్న బ్రాండ్ పసుపు" అనే ప్రజలంతా గ్రహించ డంతోనే కూటమి అద్భుత విజ యం సాధించిందని ఆనందం వ్యక్తం చేశారు. వినుకొండ నియో జకవర్గం నుంచి తెలుగుదేశం కూటమి తరఫున 31,700ఓట్ల ఆధిక్యంతో విజయాన్ని అందించిన ప్రజలకు ఈ సందర్భంగా జీవీ ఆంజనేయులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మహా విజయం వెనక తెలుగుదేశం, కూటమి పార్టీల కృషి, త్యాగాలతో పాటు మార్పు కావాలన్న బలంగా కోరుకున్న రాష్ట్ర ప్రజలందరి ఆశలు, ఆకాంక్షలు ఉన్నాయన్నారు. తెలుగుదేశం కూటమి కనీసం 150 నుంచి 160 స్థానాలతో ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని తాను మొదట్నుంచీ చెబుతునే ఉన్నానని, ఇప్పుడు అంతకు మించిన స్థాయిలో సీట్లు రావడం సంతోషాన్ని రెట్టింపు చేసిందన్నారు. తన నియోజక వర్గం నుంచి 3వ సారి గెలిపించి అసెంబ్లీకి పంపుతున్న వినుకొండ ప్రజలందరు గుర్తు పెట్టుకునేలా అయిదేళ్లు వారి కోసమే శ్రమించి పనిచేస్తానని హామీ ఇచ్చారు.



# సత్తెనపల్లిలో కన్నా భారీ విజయం

**ప్రతీ రౌండ్ లోనూ స్పష్టమైన ఆధిక్యం – 27,260ల మెజారిటీతో లక్ష్మీ నారాయణ గెలుపు**

**నియోజకవర్గంలో కూటమి శ్రేణుల సంబరం – బాణసంచా పేల్చి చిందులు తొక్కిన కన్నా సైన్యం**

**బెట్టింగులలో భారీగా నష్టపోయిన వైసిపి నేతలు**

సత్తెనపల్లి, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలో రాజకీయ ఉద్దండులు కన్నా లక్ష్మీనారాయణ కూటమి ఉమ్మడి అభ్యర్థిగా మంత్రి అంబటి రాంబాబుపై ఎన్నికల బరిలో దిగి భారీ విజయం సాధించారు. జిల్లా వ్యాప్తంగా ఉత్కంఠ కలిగించిన సత్తెనపల్లి అసెంబ్లీ సీటు టిడిపి కైవసం చేసుకుంది. కౌంటింగ్ మొదలు పెట్టిన మొదటి రౌండ్ నుండి కన్నా లక్ష్మీనారాయణ స్పష్టమైన ఆధిక్యం కనబర్చారు. చివరకు 27,260 వేల ఓట్ల మెజారిటీతో లక్ష్మీ నారాయణ గెలుపొందారు. సత్తనపల్లి రూరల్ లో 7203 ఓట్ల మెజారిటీ, సత్తనపల్లి పట్టణంలో 10,273 ఓట్ల మెజారిటీ, రాజుపాలెం మండలంలో 359 ఓట్ల మెజారిటీ, నకరికల్లు మండలంలో 3219 ఓట్ల మెజారిటీ, ముప్పాళ్ళ మండలంలో 2,966 ఓట్ల మెజారిటీ సాధించి, నియోజవర్గం మొత్తంగా 27,260 వేల ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. కన్నా లక్ష్మీ నారాయణ 1989 నుండి 2004 వరకు వరుసగా నాలుగు సార్లు పెదకూరపాడు నుండి గెలుపొందారు. 2009లో గుంటూరు (పశ్చిమ) అసెంబ్లీ నియోజకవర్గం నుండి ఐదవసారి రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికయ్యారు. తాజాగా సత్తెనపల్లి నుండి కూటమి అభ్యర్థిగా అం బటి రాంబాబుపై పోటీ చేసి గెలుపొందడం విశేషం.



**సంబరాల్లో మునిగిన పార్టీ శ్రేణులు:**

సత్తనపల్లి నియోజకవర్గం నుండి కూటమి అభ్యర్థిగా పోటీ చేసి భారీ మెజారిటీతో విజయం సాధించిన కన్నా లక్ష్మీనారాయణకు టిడిపి జనసేన బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు శుభా కాంక్షలు తెలిపారు. ఎన్నికల్లో విజయం కోసం అహర్నిశలు శ్రమించి కన్నా గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ శ్రేణులు ఎవరి ఇంటి వద్ద వారే టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. స్వీట్లు పంచి తమ విజయాన్ని అందరితో పంచుకున్నారు. జనసేన పార్టీ నాయకులు బొర్రా వెంకట అప్పారావు కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. అటు అంబటి రాంబాబు గెలుపుపై కోట్లలో బెట్టింగులు జరిగాయి. ఫలితాలు రావటం, అంబటి రాంబాబు ఓడి పోవడంతో తమ డబ్బులు ఇవ్వాలని పట్టణంలోని ప్రధాన కూడళ్లలో బెట్టింగ్ రాయుళు హల్ చల్ చేశారు.నియోజకవర్గంలో సుమారు 50కోట్ల వరకు బెట్టింగులు జరగాయని అంచనా.ఈ పందేలలో వైసీపీ నేతలు భారీగా నష్టపోయారని తెలుస్తోంది.



# జనసేనాని విజయంతో మొక్కు తీర్చుకున్న బొర్రా అప్పారావు

సత్తెనపల్లి,మేజర్‌న్యూస్: గతంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఎన్నికలలో ఘన విజయం సాధించాలని పోలేరమ్మ దేవస్థానం నుంచి బృగుబండ జగన్నాథ స్వామి దేవాలయం వరకు పాదయాత్ర చేసిన బొర్రా వెంకట అప్పారావు ఎన్నికల ఫలితాలు రావడం కూటమి ఘనవిజయం సాధించడంతో శ్రీ పోలేరమ్మ దేవస్థానం మరియు అంకమ్మ తల్లి దేవస్థానంలో కొబ్బరికాయ కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఎన్టీ రామారావుకి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాదెండ్ల నాగేశ్వరరావు, చిలక పూర్ణ, చిలక వీరయ్య,బైరపు తిరుపతిరావు,అద్దేపల్లి రామారావు, బండారుపల్లి సాంబశివరావు, శివంజి, బండారుపల్లి రవి, కోట్ల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

